కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 17, డిసెంబర్ 2025 16 పేజీలు



## 80 పంచాయతీలు 551 వార్డుల్లో ఎన్నికలు

సర్వ శక్తులు ఒడ్డిన అభ్యర్థులు

గ్రామాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన పోలీసులు

2 లో..





- 6మండలాలు 119 గ్రామపంచాయతీ 1276 వార్డులు
- 6 గ్రామ పంచాయతీలు 228 వార్డులు ఏకగ్రీవం
- 113 గ్రామపంచా యతీలలో ఎన్నికలు
- 456, మంది సర్పంచ్ అభ్యర్థులు
- 860, వార్డులకు ఎన్నికలు
- 2364 మంది వార్డు అభ్యర్థులు బరిలో
- 853 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికలలో విధులు
- 45రూటు మొబైల్స్ పోలీస్ సిబ్బంది
- మూడో దఫా లో 175024 మంది ఓటర్లు

2 లో..

# నేడే మూడో విడత

## పకడ్బందీఎన్నికల నిర్వహణ కు అంతా సిద్ధం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు లకు పోటీ చేసే అభ్యర్థులు హోరాహోరీ ప్రచారాలతో పాటు పలు వాగ్దానాలు చేసి ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అనేక వ్యూహాలు పొన్నడం పాటు అనేక హామీలు ఇవ్వగా ఓటర్లు తమ అభిప్రాయాలను ఓట్ల రూపంలో తమ అభిప్రాయాలను తెలుపనుండగా అభ్యర్థులు మాత్రం మాకే ఓటు వేస్తారని మేమే గెలుస్తామని ఎవరు దీమలో వారు ఉన్నారు.కాగా జిల్లా యంత్రాంగం నేడు బుధవారం నిర్వహించే పోలింగ్కు సర్వం సిద్ధం చేసింది.

ఆరు మండలాల్లో నిర్వహించే పోలింగ్లో 1306 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1706, అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు విధులు నిర్వహించనున్నారు. కాగా 45 రోడ్లలో మొబైల్ పోలీస్ సిబ్బందితోపాటు 853 మంది పోలీసులు భద్రత ఏర్పాటు నిర్వహిస్తున్నారు.. కాగా జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో మూడు దాపాలుగా ఎన్నికలు జరగనున్నవి. కాగా జిల్లాలో 385 గ్రామ పంచాయతీలు ఉండగా



2 లో..

### పోలీసుల అదుపులో 15మంది..

# మావోయిస్టులు

#### వ్యూహాత్మకంగానే లొంగుబాటు..?

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఉత్తర భారతదేశంలోని ఐదు రాష్ట్రాల పరిధిలో రెండు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన అపరేషన్ కగార్ (అఖరి యుద్ధం)తో అతలాకుతలమైన మావోయిస్టు పార్టీ, దాని అనుబంధ సంస్థలు గడిచిన ఆరు మాసాల కాలంలో చెల్లచెదురుగా అయిపోయి, చెట్టుకోగరు.. పుట్టకోగరుగా మిగిలిపోయారు. వందల సంఖ్యలో మావోయిస్టు




2 లో..

# రాజకీయం అంటే..

### సేవనా..?, వ్యాపారమా..? సర్పంచ్ పదవికి ఎందుకంత వ్యామోహం..?

సర్పంచ్ పదవి కోసం లక్షలు

లక్షలు ఖర్చు చేసిన అభ్యర్థులు..

గెలిచినవారు 6,500 జీతంతో

ఆ లక్షలన్ని ఎలా

సంపాదిస్తారు..?

ప్రజలు యువత మనసులో

మెదులుతున్న ప్రశ్నలు



బీర్పూర్, ప్రభాతవార్త

## నేడే మూడవ విడత ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

3536 వార్డులు ఉన్నాయి. జిల్లాలో 6072 63 మంది ఓటర్లు ఉన్నారు.ఈనెల 11 న మొదటిదివ కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్పల్లి వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి భీమారం కథలాపూర్ మండలాలలో ఎన్నికలు పూర్తయినాయి. కాగా ఈ నెల 14 ఆదివారం రెండవ విడత నిర్వహించిన ఎన్నికలలో 144 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 10 సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే 1276 వార్డులు ఉండగా ఒక వార్డుకు నామీ నేషన్ దాకలు కాలేదు కాగా 330 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 134 గ్రామపంచాయతీలకు , 946 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. కాగా మూడో ద ఫాలో 119 గ్రామపంచాయతీలు ఉండాలా ఆరు గ్రామపంచాయతీలో ఏకగ్రీవ అయినాయి . 113 గ్రామపంచాయతీలో పోలింగ్ నిర్వహించనున్నారు. కాగా 456 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు, అలాగే 1088 వార్డులు ఉండగా 228 వార్డులు ఏకగ్రీవ అయ్యాయి 860 వార్డులలో ఎన్నికలు నిర్వహించనున్నారు. 2364 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నారు మూడవ దఫాలో ఆరు మండలాలు ఉండగా ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మపురి బుగ్గారం గొల్లపల్లి వెల్గటూర్ ఎండపల్లి పెగడపల్లి మండల లో ఎన్నికలు జరగనున్నాయి. మూడవ దఫా నిర్వహించే ఎన్నికలలో .. ధర్మపురి మండలంలో 25 గ్రామపంచాయతీ లు ఉండగా 35389 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే బుగ్గారం మండలంలో 10 గ్రామ పంచాయతీలు ఉండగా 17347 మంది ఓటర్లు ఉన్నారు. ఎండపెల్లి మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా 24077 మంది ఓటర్లు ఉన్నారు వెల్గటూర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా 22684 మంది ఓటర్లు ఉన్నారు. గొల్లపల్లి మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండాలా 39658 మంది ఓటర్లు ఉన్నారు. పెగడపల్లి మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా 35,869 మంది ఓటర్లు ఉన్నారు. కాగా మూడోదఫాలో నిర్వహించే ఎన్నికలలో119 గ్రామపంచాయతీలు ఉండగా 6 ఏకగ్రీవం అయినాయి. అందులో ధర్మపురి మండలంలోని బోదారి నక్కల చెరువు గూడెం సర్పంచ్, వార్డు మెంబర్లు ,ఉపసర్పంచి మొత్తం ఏకగ్రీవం అయినాయి. మిగతా 5 ధర్మపురి మండలంలోని దోనూరు, నరసింహులపల్లి, ఎండపల్లి మండలంలోని కొండాపూర్, పెగడపల్లి మండలంలోని రాజారాం పల్లి, రాములపల్లి గ్రామాలు సర్పంచులు ఏకగ్రీవం అయినాయి. ...కాగ ఎన్నికల నిర్వహణకు ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 853 మంది పోలీస్ సిబ్బందినీ నియమించారు. కాగా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటి చేస్తున్న అభ్యర్థులు గత పది రోజుల నుండి వారి వారి గెలుపుకై అహర్నిశలు శ్రమించడంతోపాటు మద్యం విందులు పలు హామీలు గెలిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని బాండ్ పేపర్ల మీద పలు వాగ్దానాలు రాసి ఇవ్వడంతో పాటు మహిళా సంఘాలకు కుల సంఘాలకు గెలిచిన వెంటనే నూతన భవనాలు కట్టిస్తామని అనేక హామీలు ఇచ్చారు . ప్రతిరోజు ఓటర్ల ఇండ్లలోకి అనేకసార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థి ంచడం జరిగింది. కానీ ఓటర్లు మాత్రం ఎవరికి ఓటు వేసి గెలిపిస్తా రో అని భ్యర్థులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వేచి చూస్తున్నారు.కాగా నేడు బుధవారం నిర్వహించే మూడవ దఫా ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించిన అనంతరం సర్పంచులు వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు ఓటమి తెలిపి అనంతరం వార్డు సభ్యుల నుండి ఒకరిని ఉపసర్పంచినీ. ఎన్నుకుంటారు. బాగా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థి పది రోజు నుండి గ్రామాలలో యువతను వెంట పెట్టుకొని పొద్దున సాయంత్రం మధ్యాహ్నం ఓటు అభ్యర్థించడానికి ప్రతి ఇంటికి వెళుతూ కొందరైతే ఏకంగా కాళ్లు మొక్కుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఎంతో ప్రాధేయపడ్డారు కొందరైతే డబ్బులు మద్యం దావతులు ఇవ్వడంతో పాటు గెలిచినంక గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానని హామీలు ఇచ్చారు ఒక్కొక్క గ్రామంలో ఇద్దరి నుండి మొదలుకొని ఐదుగురు ఎనిమిది 12 మంది వరకు సర్పంచి పదవికి పోటీ చేస్తున్నారు వారి వారి గెలుపుపై వ్యూహాలు పన్నుతూ ఓటర్లను మచ్చిక చే సుకోవడానికి సర్వప్రయత్నాలు చేసినారు కానీ ఓటర్లు మాత్రం ఎవరికీ ఓటు వేసి ఎవరి నీ గెలిపిస్తారో తెలియడంలేదని సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులు సమాలోచనలు చేస్తున్నారు .ఎవరింటికి పోయినా నీకు ఓటు వేస్తామని ఓటర్లు హామీలు ఇస్తున్నారు. కానీ ఓటర్లు ఎవరికి ఓటు వేసి గెలిపిస్తా రో నని అభ్యర్థులు ప్రాణాలు పెట్టుకుని వేసి చూస్తున్నారు.

## పోలీసుల అదుపులో 15మంది మావోయిస్టులు..

(మొదటి పేజీ తరువాయి..)

అగ్రనేతలు, రెండోవ స్థాయి నేతలు ఎన్‌కౌంటర్‌లలో మృత్యువాత పడగా, వేల మంది ఐదు రాష్ట్రాల ప్రభుత్వాలకు, పోలీస్ ఉన్నతాదికారుల ముందు ఆయుదాలు అప్పగించి, ఇప్పటికి లొంగుబాట్ల పరంపర కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగానే రెండు నెలల క్రితం చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలోని కర్రగుట్టల ప్రాంతాన్ని పోలీస్ బలగాలు చుట్టుముట్టడంతో బ్రతుకు జీవుడా అంటూ ఏదో ఒక మార్గంలో తప్పించుకుని ఆదిలాబాద్ జిల్లా తిర్యానీ అడవుల్లోకి 45మందికి పైగా మావోయిస్టులు ఆ మధ్యన వచ్చి ఇక్కడ తలదాచుకున్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడించినప్పటికి ఎక్కడ వారి ఆచూకీ లభించలేదు. వారం రోజుల క్రితం కొమురంభీం జిల్లా సిర్పూర్ అటవి ప్రాంతంలో ఒక ఇంటిలో 15మంది మావోయిస్టులు తలదాచుకున్నట్లు పోలీస్ ఉన్నాధికారులకు పక్కా సమాచారం అందడంతో మంగళవారం ఉదయం పోలీస్ బలగాలు ఆ ఇంటిని చుట్టుముట్టారు. తామంత లొంగిపోవడానికి సిద్దంగా ఉన్నామని చత్తీస్‌ఘడ్ ప్రాంతం నుండి ఇక్కడకు వచ్చామని మావోయిస్టు నేతల నుండి సమాదానం రావడంతో, వారి నుండి ఎలాంటి కాల్పుల లేకపోవడంతో పోలీసులు వారిని లొంగిపోయేందుకు ఆదేశించారు. దీనితో ఇరువర్గాల మధ్య ఎలాంటి కాల్పులు లేకుండా 15మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది అంత కొద్ది రోజులుగా ఒక పథకం ప్రకారమే లొంగుబాటు పర్వం కొనసాగినట్లు తెలుస్తుంది..? ఈ ప్రాంతంలో సుమారు 45-50 మంది మావోయిస్టులు ఉండి ఉంటారని పోలీస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికి అదుపులోకి తీసుకున్న మావోయిస్టులను రాష్ట్ర హైద్రాబాద్‌కు సిర్పూర్ నుండి తరలించినట్లు సమాచారం. పంచాయితీ ఎన్నికల చివరి దశ వేళ పోలీసులు మావోయిస్టులను అదుపులోకి తీసుకోవడం కొమురం భీం జిల్లాలో కలకలం చెలరేగింది.

## 80 పంచాయతీలు 551 వార్డుల్లో ఎన్నికలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ పోరు చివరి దశకు చేరుకుంది. చివరి దశ ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. మొదటి, రెండవ విడత పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించారు. మూడో విడత చివరి దశ ఎన్నికలు కూడా ఎలాంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది. బుధవారం ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, మండలాల పరిధిలో ని గ్రామాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డి తలపడుతున్నారు. పోలింగ్కు ఒకరోజు ముందే గెలుపు కోసం డబ్బులు పంపిణీ చేశారు. అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు ప్రచార యుద్ధాన్ని కొనసాగించి కులాలను డబ్బులను అస్త్రాలుగా వినియోగిస్తూ తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ముందుకు సాగారు. గ్రామాలలో పోటాపోటీగా మందు విందులు ఏర్పాటు చేశారు. పలు గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు డబ్బులు పంపిణీ చేశారు. గంభీరావుపేట మండలంలో 17,811మంది పురుషులు, 18,996 మహిళలు మొత్తం 36,807, ముస్తాబాద్ మండలంలో 18,658 మంది పురుషులు, మహిళలు 19,842 మొత్తం 38,500 ఓటర్లు ఉన్నారు. వీర్నపల్లి మండలంలో 5,769 మంది పురుషులు, 5,958 మంది మహిళలు మొత్తం 11,727 మంది, ఎల్లారెడ్డిపేట మండలంలో 19,690మంది పురుషులు, 21,196 మహిళలు మొత్తం 40,886 మంది ఓటర్లు ఉన్నారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 87, వార్డు స్థానాలు 762 ఉండగా, సర్పంచ్ స్థానాలు 7, వార్డు స్థానాలు 211 ఏకగ్రీవమయ్యాయి. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు 379, వార్డు స్థానాలకు 1,526 అభ్యర్థులు మంది పోటీలో ఉన్నారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే మంగళవారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది గ్రామాలకు చేరుకున్నారు.ఎన్నికలకు మూడు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సామగ్రి, అధికారులు, సిబ్బందిని తరలిం చేదుకు ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం జోన్స్ 7, రూట్స్ 10, గంభీరావుపేట మండలంలో జోన్స్ 5, రూట్స్ 10, ముస్తాబాద్ మండ లంలో జోన్స్ 4, రూట్స్ 8, వీర్నపల్లి మండలంలో జోన్స్ 2, రూట్స్ 5 ప్రణాళిక సిద్ధం చేశారు. నాలుగు మండలాల్లో కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాలు 551 సిద్ధం చేశారు. చివరి విడత లోని నాలుగు మండలాలలో 80 గ్రామపంచాయతీలు, 551 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రత్యేక దృష్టి సారించారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో అర్హులైన వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.

## రాజకీయం అంటే

(మొదటి పేజీ తరువాయి..)

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో రెండవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగగా అన్ని గ్రామాలలో హోరా హోరి పోరు సాగింది. పోటీలో నిలబడిన అభ్యర్థులు ఒకరి కంటే ఒకరు పోటీపడి ఓటర్లను ఆకర్షించడానికి పొట్లు పద్దారు. ఈ పంచాయతీ ఎన్నికలు అన్ని రోజులు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటు వేసే ప్రజలందరూ దేవుళ్ళ లాగా కనిపించారు. ఓటరు దేవుళ్ళ కరుణాకటాక్షం కోసం శతవిధాల ప్రయత్నం చేశారు చివరికి అందులో కొందరు మాత్రమే విజయం సాధించారు.

### రాజకీయం అంటే సేవనా లేక వ్యాపారమా..?

మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన తీరును పరిశీలిస్తే అసలు రాజకీయం అంటే సేవ చేయడానికి వస్తున్నామని చెప్పే అభ్యర్థులు దానిని సేవలాగా భావిస్తున్నారా లేక అది ఒక వ్యాపారంగా భావిస్తున్నారా అనేది అర్థ ం కావట్లేదని ప్రజలు , యువత చర్చిం చుకుం టున్నారు. ఎందుకంటే రాజకీయం పై వ్యా మోహంతో పదవి పోటీలో నిలిచి విచ్చల విడిగా ఖర్చు చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచే స్తూ విజయం సాధించేందుకు అపసోపాలు పడినారు.

### సర్పంచ్ పదవిపై ఎందుకు అంత వ్యామోహం..?

సర్పంచ్ అంటే గ్రామానికి ప్రథమ పౌరుడు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ముందు స్థలంలో ఉండే నాయకుడు. గ్రామ సమస్యలన్నీ తీర్చడానికి ఎన్నుకోబడిన ప్రజానాయకుడు. కానీ సర్పంచ్ పదవి ఒక బాధ్యతగా ఒక సేవగా భావించేవారు ఇప్పుడు ఈ కాలంలో ఉన్నారా అని యువత ప్రశ్నిస్తున్నారు. సర్పంచ్ పదవిని




సామాజిక సేవగా భావించి పోటీలో నిలిచిన నాయకులు ఎంత మంది ఉన్నారని సామాజిక సేవగా భావిస్తే ఎందుకు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం లక్షల ఖర్చు చేయడం ఏంటని సర్పంచ్ పదవిపై నాయకులకు ఎందుకు అంత వ్యామోహం అని యువత ప్రజలు చర్చించుకుంటున్నారు.

### సర్పంచ్ పదవి కోసం లక్షలు లక్షలు ఖర్చు చేసిన అభ్యర్థులు..

మండలంలో అన్ని గ్రామాలలో సర్పంచ్ పదవుల కోసం పోటీలో నిలిచిన అభ్యర్థులు లక్షలకు లక్షలు ఖర్చు చేశారు. సర్పంచ్ పదవి పొందడం కోసం చిన్న గ్రామాలలో 2నుంచి 5 లక్షలు, మేజర్ గ్రామపంచాయతీలలో అయితే ప్రలోభాల పర్వానికి అంతే లేకుండా పోయిందని తెలుస్తుంది. మండలంలోని ఒక మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి కోసం 20 నుండి 30 లక్షల వరకు ఖర్చు చేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్కో అభ్యర్థి సర్పంచ్ పదవి కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం చర్చనీయాంశంగా మారిపోయింది.

### సర్పంచ్ గా గెలిచిన తర్వాత వచ్చే జీతం 6500..

ఇంత కష్టపడి లక్షలు లక్షలు ఖర్చుపెట్టి చివరికి సర్పంచ్ గా గెలిస్తే ఒక సర్పంచ్ అభ్యర్థికి వచ్చే జీతం 6500 రూపాయలు మాత్రమే. ఈ 6,500 జీతం కోసం నాయకులు సర్పంచ్ పోటీలో ఉన్న అభ్యర్థులు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయటం ఏంటని దీని వెనుక ఉన్న మతలబు ఏంటని ప్రజలలో చర్చ జరుగుతుంది. పోటీలో నిలిచిన అభ్యర్థి సర్పంచ్ గా గెలిచి సంపాదించేది ఏమన్నా ఉంది అంటే అతనికి వచ్చే జీతం ద్వారా సంవత్సరానికి 78,000 అదే 5 సంవత్సరాలకు మూడు లక్షల నలభై వేల జీతం మాత్రమే వస్తుంది. మరి ఈ మాత్రం దానికి నాయకులు పోటీపడి లక్షల లక్షలు ఖర్చు పెట్టడం వెనక మతలబ్ ఏంటి వారు గెలిచి గ్రామానికి ప్రజలకు సామాజిక సేవ చేయడానికి పోటీలో నిలబడ్డారా లేక సర్పంచ్ పదవి ద్వారా ఖర్చుపెట్టిన దానికి రెట్టింపు సంపాదించేందుకు సిద్ధమై ఖర్చు చేశారా అనేది అర్థం కాని ప్రశ్నగా ఉందని ప్రజలు అంటున్నారు.సర్పంచ్ పదవిని గెలవడం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన అభ్యర్థులు గెలిచిన తర్వాత అంతకు రెట్టింపు సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తారు కానీ సామాజిక సేవ గ్రామ సేవ గ్రామ అభివృద్ధి అంటూ ముందుకు వెళ్తారా అని ప్రజలు యువత చర్చించుకుంటున్నారు.

### కాస్ట్లీ గా మారిపోయిన గ్రామ రాజకీయాలు..

ఏది ఏమైనా గ్రామాలలో రాజకీయాలు చాలా కాస్ట్లీ గా మారిపోయాయి ఒక సర్పంచ్ పదవికి ఖర్చు చేయకుండా పోటీలో ఉండే అభ్యర్థులు గెలవడం గగనంగా మారిపోయింది. ఎంత మంచి చేస్తామని చెప్పినా ప్రజలు వినిపించుకునే స్థాయిలో లేరని ఇటీవల జరిగిన ఎన్నికల ద్వారా పోటీలో నిలబడిన అభ్యర్థులకు యువతకు అర్థమైంది. ప్రలోభాలకు గురిచేసి లక్షలు రూపాయలు ఖర్చుచేసి సర్పంచ్ గా ఎన్నిక కావాలని ఆలోచన వెనుక దాగి ఉందా నిగుడా రహస్యం ప్రజలు గుర్తించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని యువత చర్చల ద్వారా తెలుస్తుంది. ఓట్ల కోసం లక్షల రూపాయలు వెదజల్లిన నాయకులు , స్వార్థం తొ సంపాదన మార్గం లో మునిగితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, మండలంలోని అన్ని గ్రామాలలో చదువుకొని విద్యావంతులైన చైతన్యవంతులైన యువత ఉన్నారని ప్రతిదీ గమనిస్తూ ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారని యువకులు రాజకీయాలు నేర్చుకొని చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఎలాంటి తప్పు జరిగిన నిలదీసే యువత గ్రామాలలో చైతన్యవంతులుగా తయారయ్యారని గ్రామపంచాయతీ ఎన్నికల్లో ద్వారా తెలిసినట్టుగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బాలాజీ విద్యార్థుల విహారయాత్ర

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర ధా స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థి విద్యార్థులు మంగళవారం విహారయాత్రలో భాగంగా ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు వరంగల్లోని ఖిలా వరంగల్ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా కాకతీయుల కాలంనాటి



విగ్రహాలను దేవాలయ ప్రతిమలను తిలకించి వాటి చరిత్రలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిసరాలను రైల్వే వ్యవస్థ నిర్వహిస్తున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే ప్లాట్ఫామ్ లను బుకింగ్ కౌంటర్, ట్రైన్ షెడ్యూల్ వంటి వాటి వివరములను ప్రత్యక్షంగా చూశారు. అనంతరం హనుమకొండ లోని జూపార్కు ను సందర్శించి పార్కు లో ఉన్న వన్యప్రాణులను టైగర్ ,ఎలుగుబంటి ,హంసలు, నెమలి ,వివిధ రకాల పక్షులను చూసి ఆనందించారు. ప్రైమరీ విద్యార్థులు ఆదర్శ గ్రామమైన గంగాదేవి పల్లెను సందర్శించి గ్రామ పంచాయతీ వ్యవస్థను, పరిపాలనను పరిసరాల శుభ్రత, గ్రామ పంచాయతీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి విజ్ఞాన యాత్రల వల్ల వారిలో వన్యప్రాణుల సంరక్షణ,మానసిక ఉల్లాసం జీవన విధానం సామాజిక విజ్ఞానం, మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ విజ్ఞాన యాత్రలో పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతగా మెదలండి ప్రజా సమస్యలను పరిష్కరించండి

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పదవి వరించింది బాధ్యత పెరిగింది ప్రజా సమస్యల పరిష్కారానికి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలవడంతో వారికి సూచనలు చేస్తూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఎన్నికల్లో తనపై నమ్మకంతో ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఇదే తరహాలో అభివృద్ధిని ఆకాంక్షించి పార్టీ బలపరిచిన సర్పంచ్లను అధికార పార్టీ సర్పంచ్



అభ్యర్థుల కంటే ఎక్కువ మందిని గెలిపించిన మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. టీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాలు గెలవడం సంతోషకరమని దీంతో నూతన సర్పంచులకు బాధ్యత పెరిగిందన్నారు. తమ ముందున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామాల అభివృద్ధి కోసం పారదర్శకంగా సేవలందిస్తూ ముందుకు సాగాలని నూతన సర్పంచులకు ఆయన సూచించారు. అనంతరం సర్పంచ్గా గెలుపొందిన అభ్యర్థులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాబోయే రోజులన్నీ ప్రజలు టీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తూ ముందుకు సాగే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగపరచుకొని పార్టీలకు అతీతంగా ప్రజాసేవకు అంకితం కావాలని సర్పంచ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బానోతు సారంగపాణి, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నూతన సర్పంచులు, ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

### -అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సామాగ్రి పంపిణీ నిమిత్తం చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో



ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని చిన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి ఎన్నికల సామాగ్రిని ఆర్వోలు పిఓ లకు అందజేశారు. అనంతరం ఎన్నికల సిబ్బంది అన్ని గ్రామాలకు చేరుకొని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బందిని ఎన్నికల సామాగ్రిని తరలించుటకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శివానంద్, స్థానిక ఏపిఎం, ఏపీవో, ఎంఈఓ, జిపిఒ లు, ఆరువోలు, పీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి పైడి సస్పెండ్

నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న మండలంలోని నారక్క పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిపాక పైడిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఇక నుండి కాంగ్రెస్ పార్టీకి అతనికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## రోడ్డు ప్రమాధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలి

### -జిల్లా న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాధ బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలంటే లోక్ అదాలత్ వేదికను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మంగళవారం భీమాకంపెనీ అధికారులు, న్యాయవాదులతో దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడుతూ ఈ నెల 21న జరుగబోయే లోక్ అదాలత్లో ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాద భీమా కేసులను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాధానికి కారణమైన వాహనానికి సంబందించి అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న కేసులను గుర్తించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించినట్లైతే కక్షిదారులకు డబ్బు సత్వరంగా అందుటంతో పాటు భీమా కంపెనీ వారికి వడ్డీ లాభం చేకూరుతుందన్నారు. ఇరు పక్షాలకు ప్రయోజనకరమైన లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.







## అజంజాహి కార్మిక భవనం కు కృషి చేస్తా

### మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

వరంగల్ సిటి డిసెంబర్16 ప్రభాతవార్త



BASWARAJU SARAIAH M.L.C.

Ex-Minister (Govt. of A.P.) & Vice-President, T.P.C.C. HYDERABAD

అజంజాహి కార్మిక భవనం కోసం తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తెలిపారు. అజంజాహి మిల్లు కార్మిక భవనం కార్మికులకు చెందిన స్థలం అని అన్నారు. అక్రమంగా కార్మిక భవనం కూల్చివేసి స్థల ఆక్రమణకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా గతంలోనే శాసనసభ మండలిలో ప్రస్తావించడం జరిగిందని అన్నారు. జిల్లాకలెక్టర్, రెవిన్యూ అధికారులు, పోలీస్ కమిషనర్, మునిసిపల్ కమిషనర్ లు ఈ విషయంపై విచారించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మిక భవన స్థలాన్ని పరిరక్షించాల్సిందిగా ప్రత్యేక లేఖల ద్వారా మాజీ మంత్రి ఎమ్మెల్సీ సారయ్య కోరారు. కార్మిక భవనానికి చెందిన స్థలాన్ని సంరక్షించే విషయంలో ఐక్య కార్యచరణ కు సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. అవసరమైతే ఇట్టి విషయాన్ని మరొకసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు.

## పార్టీ వ్యతిరేకంగా పాల్పడిన వారిపై చర్యలు...?

చిట్యాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

చిట్యాల మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తులపై ఎమ్మెల్యే చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే ను క్యాంపు కార్యాలయంలో కలిశారు. మండల కేంద్రంలోని సర్పంచ్ అభ్యర్థి కటుకూరి పద్మ నరేందర్ గెలుపు కోసం సహకరించాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకంగా పనిచేసినట్లు వివరించినట్లు సమాచారం. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పలువురు వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కొందరి నాయకత్వాన్ని సైతం మార్చే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం, శ్రీనగర్ గ్రామానికి చెందిన మేకల విజయ్ (35) మంగళవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగింది. ఫిర్యాదుదారు అయిన మేకల రాజేశం (60) వాంగ్మూలం ప్రకారం...విజయ్ లారీ డ్రైవర్గా పనిచేస్తూ, గత కొంతకాలంగా సరైన పని దొరకక సుమారు 5 లక్షల రూపాయల అప్పులు చేసినట్లు తెలిసింది. అప్పుల భారంతో మనోవేదనకు గురై, "నేను చస్తేనే నాకు మనశ్శాంతి ఉంటుంది" అని కుటుంబ సభ్యులకు అప్పుడప్పుడు చెప్పేవాడని ఫిర్యాదుదారు తెలిపారు. ఈ క్రమంలో 16 డిసెంబర్ 2025 ఉదయం సుమారు 12:40 గంటలకు, అతని తల్లి ఇంటికి రాగా, విజయ్ తన ఇంట్లో హాల్లో ఫ్యాన్కు చీరతో ఉరేసుకొని వేలాడుతూ కనిపించినట్లు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డ్యూటీ డాక్టర్ పరీక్షించి మరణించినట్లు ప్రకటించారు. మృతుడి తండ్రి వాంగ్మూలం ప్రకారం, ఇది వ్యక్తిగత కారణాలకు సంబంధించిన ఆత్మహత్య ఎటువంటి అనుమానం లేదని ఇచ్చిన దరఖాస్తు,మేరకు ములుగు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ములుగు ఎస్సై తెలిపారు

# ఉపాధి కోల్పోయిన బీడీ కార్మికురాలు

నిరుపేద కుటుంబానికి దాతల సాయం అత్యవసరం

ఆదుకోవాలని వేడుకుంటున్న భర్త, 12 ఏళ్ల కుమారుడు..

రొమ్ము క్యాన్సర్‌తో పోరాటం, వైద్యం కోసం డబ్బుల్లేక

అల్లాడిపోతున్న మహిళ..



**భీమారం, ప్రభాతవార్త :** జీవితమంటేనే కష్టాల సుడిగుండం.. ఆ కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ, కూలి పనిపై ఆధారపడి బతుకుతున్న ఓ నిరుపేద కుటుంబాన్ని రొమ్ము క్యాన్సర్ రూపంలో వచ్చిన ఆపద మరింత కష్టాల ఊబిలోకి నెట్టేసింది . భీమారం మండలం, మన్నెగూడెం గ్రామానికి చెందిన పిస్క లక్ష్మి దేశాయ్ బ్రదర్ బీడీ ఆఫీస్‌లో రోజువారీ కూలీగా పనిచేస్తూ, తన భర్త హోటల్‌లో కూలీ తో కలిసి తమ 12 ఏళ్ల కుమారుడిని పోషించు కుంటున్నారు.

### అనారోగ్యం – ఆందోళన

గత రెండు మూడు నెలల క్రితం లక్ష్మి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆమె అవస్థను గమనించిన మన్నెగూడెం గ్రామ ప్రాథమిక ఆరోగ్య వైద్యులు డా. కట్కం నరహరి పరీక్షించి, లక్షణాలు అసాధారణంగా ఉన్నాయని, వెంటనే పెద్ద ఆసుపత్రిలో చూపించాలని సూచించారు. దీంతో, ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ కుటుంబం, ఆసుపత్రికి వెళ్లడానికి కూడా డబ్బులు లేక, చుట్టుపక్కల వారి ఆర్థిక సాయంతో మొదట జగిత్యాలలో చూపించారు. అక్కడ అన్ని పరీక్షలు నిర్వహించిన వైద్యులు, ఆమెకు రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించి, మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి పంపారు. ప్రస్తుతం లక్ష్మికి చికిత్స జరుగుతున్నప్పటికీ, ఈ కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలు రెట్టింపు అయ్యాయి.

### ఉపాధి కోల్పోయి... దిక్కుతోచని స్థితిలో

లక్ష్మికి క్యాన్సర్ ఉన్నట్లు తెలియడంతో, ఆమె పనిచేస్తున్న దేశాయ్ బ్రదర్ బీడీ ఆఫీస్ వారు ఆమెను పని నుండి తొలగించారు. ఆదాయం లేక, వరంగల్ పోయి రావడానికి రవాణా ఖర్చులు, చికిత్సకు అయ్యే ఖర్చుల కోసం డబ్బులు లేక ఆ నిరుపేద కుటుంబం దీనమైన స్థితిలో దాతల సహాయం కోసం ఎదురుచూస్తోంది. ప్రతిరోజు వారి కళ్ల ముందు ఆపరేషన్లు, ఖరీదైన మందుల గురించి మాట్లాడే వైద్యులు కనిపిస్తుంటే, లక్ష్మి భర్త ప్రసాద్ కొడుకు నీరజ్ గుండె పగిలేలా రోదిస్తున్నాడు. ఎవరైనా తోచిన ఆర్థిక సహాయం అందించి లక్ష్మి ఆరోగ్యాన్ని కాపాడి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు చేతులు జోడించి వేడుకుంటున్నారు.

### సాయం కోసం ఎదురుచూపులు

మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించడానికి, ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలవడానికి దాతలు ముందుకు రావాలని కోరుకుంటున్నాము. సహాయం చేయాలనుకునే ఫోన్ పే /గూగుల్ పే నంబర్ 9985576757కు పంపాలని వేడుకుంటున్నారు.




# సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవమైన న్యావనంది శేఖర్

**కథలాపూర్, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత లో భాగంగా నిర్వహించినటువంటి స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో స్థానిక ప్రజలు కాంగ్రెస్ కి బ్రహ్మరథం పట్టారు. అందులో భాగంగా కథలాపూర్ మండలంలోనూ అధిక సర్పంచ్ సీట్లను గెలుచుకొని అధికార పక్షం ముందు వరుసలో నిలువగా మండలంలోని ఆయా గ్రామాలలో సర్పంచులుగా ఎన్నికైన వారిలో మెజారిటీ వర్గం సర్పంచ్ లు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న ఆదేశాలతో కథలాపూర్ మండలంలో సర్పంచిగా ఎన్నికైనటువంటి న్యావనంది శేఖర్ ను మండల సర్పంచ్ లా ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఉదయం న్యావనంది శేఖర్ ను కథలాపూర్ మండల్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా బలపరిచినటువంటి సర్పంచులు ఎండీ అజీమ్, గౌతమి, సుజాత, శివాని, ముధం రవి, శేఖర్, గుంటుక మనోహర్, లక్ష్మి, రాజ గంగారం, తిరుపతి, లక్ష్మి లు నూతన మండల ఫోరం అధ్యక్షుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్రకథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్,రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తొట్ల అంజయ్య, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, కథలాపూర్ మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ లతో పాటు అంగ మహేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో జరిగే ఖోఖో పోటీలకు కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థి గంద్ర నరహరి ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఖో ఖో విభాగంలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఈ నెల 21నుండి ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో జరిగే జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మునిసిపల్ కమిషనర్ రవీందర్ విద్యార్థితో పాటు తల్లి దండ్రులను ఘనంగా సత్కరించారు. కమిషనర్ రవీందర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన నరహరి కి రూ.5వేల 116 ప్రోత్సాహకాన్ని అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ఇష్టంతోనే శారీరక శ్రమ చేసి ఆటల పోటీలలో జాతీయ స్థాయి వరకు వెళ్లడం అనేది ఎన్నో రోజుల కఠోర శ్రమ ఫలితం వలన మండల స్థాయి నుంచి జిల్లా వరకు అక్కడి నుండి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర రాష్ట్ర స్థాయి వరకు అక్కడినుండి జాతీయ స్థాయికి రావడం అనేది గొప్ప విజయమని తెలియజేశారు. శిశు మందిర్ లో సంస్కృతి సాంప్రదాయాలతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి కమిటీ సభ్యులకు ఆచార్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ శిశు మందిర్ కు సంబంధించిన విద్యార్థులు జాతీయస్థాయిలో సెలెక్ట్ కావడం పట్ల శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోరుట్ల పట్టణ ఖోఖో క్లబ్ సభ్యులు నవీన్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు గంగాధర్, లక్ష్మీనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు చెట్ పల్లి శంకర్, ప్రబంధకారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొండబత్తి అమర్నాథ్ , తాటికొండ విశాల్, కొత్త సందీప్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, ఆచార్యులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త :**





కోరుట్లలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బీర్ నంది నరసింహ చారి ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టారు. సాయంత్రం తిరుప్పావై సేవ కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్ కోట గంగాధర్, రాములు, విజయ్ కుమార్, పద్మ, ఈవో విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆండాల్ గోష్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయానికి 5లక్షల విరాళం

**కోరుట్ల, ప్రభాతవార్త ..**



కోరుట్ల అయ్యప్ప దేవాలయ ఆవరణలో శ్రీశివాలయ నిర్మాణానికి రూ. 5 లక్షల విరాళం ప్రకటించారు. ఆలయం ఆవరణలో రూ.3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించదలచిన ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శివాలయ నిర్మాణానికి ముత్యంపేట వాస్తవ్యులు, రశ్మిధర్ తేజ విద్యాసంస్థల అధినేత కొండాడి ఒరుగంటి రాజేశ్వర్రావుసంధ్యారాణి దంపతులు 5 లక్షల భూరి విరాళాన్ని ప్రకటించారు. 12 శివాలయాలతో పాటూ అన్నపూర్ణ సమేత శివాలయం ప్రధాన దేవాలయముగా నిర్మించదలచామని ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురుస్వామి తెలిపారు. ఈ శివాలయ నిర్మాణానికి భక్తులు ధన, వస్తు రూపేణ సహకరించి, శివాలయ నిర్మాణంలో భాగస్వాములై పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు నిమిషకవి నాగరాజు, గడ్డం మధు, మరిపెల్లి రవిగౌడ్, కాను క్రాంతి, గ్యాద సాయికృష్ణ, నేతి శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన ఐలాపూర్ ఉపసర్పంచ్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్య – క్రాంతి కుమార్ మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజ య్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కుటుంబంలోకి చేరిన వనపర్తి సౌమ్య – క్రాంతి కుమార్ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాడిశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ పిడుగు రాధా సందయ్య లతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ విద్యార్థులకు మంచి విద్య అందించాలి

**కెసిఆర్ 33 జిల్లాలకు మెడికల్ కాలేజీలు మంజూరు చేసినారు**

**నీవు ఏం చేశావు ఆత్మ విమర్శ చేసుకో**

**వ్యక్తిగత విమర్శలు కాదు**

**జగిత్యాల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినావు**

**నీవు రాజకీయాల్లోకి వచ్చినాక కాంట్రాక్టర్ అయినావు**

**ఎమ్మెల్యే పదవికి నేను రాజీనామా చేస్తా**

**నీవు రాజీనామా చేయి మళ్లీ పోటీ చేద్దాం**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై**



**మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గతంలోని కెసిఆర్ 33 జిల్లాలకు మెడికల్ కాలేజీలు మంజూరు చేశారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేనే అన్ని శేషనాన్ని చెప్పుకోవడం, విమర్శలు చేయడం అభద్రతాభావంతో మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని కోరుట్ల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ ధరూర్ క్యాంపులో గల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సంజయ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ విద్యార్థుల చదువు పై,,కళాశాలలో నూతన భావన నిర్మాణం తదితర విషయాలు పరిశీలించడానికి రావడం జరిగిందని పేర్కొన్నారుఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.. నా పై మా తండ్రి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఎంతవరకు సమంజసం ఉన్నారుజగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కి ఆత్మవిశ్వాసం తక్కువ... అబద్రతభావం, ఆత్మన్యునత ఎక్కువగా కనబడుతుందని...రాజ్యాంగం పట్ల కనీస అవగాహన ఉండాలని పేర్కొన్నారుజిల్లా అంటే ఏమిటి జిల్లాలో ఏమిమి ఉంటాయి తెలుసుకొని మాట్లాడాలన్నారుకేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలను ఏర్పాటు చేశారు అన్నారునా కృషితో జగిత్యాల కు మెడికల్ కాలేజీ వచ్చింది.అనేది సరికాదన్నారు విడ్డురంగా ఉంది... ఎన్ఎంసి గైడెలైన్స్ ఉంటాయి. ఫైరవీల తో రాదు అన్నారు కేసీఆర్ మెడికల్ కాలేజీ లు 33జిల్లాలకు ఇచ్చారని అందులో జగిత్యాల కు కూడా ఇచ్చారన్నారుసరే మీరు ఎందుకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్టు చెప్పాలన్నారుమా నాన్న కాంట్రాక్టర్ కాదు స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ మీరు రాజకీయాల్లోకి వచ్చి కాంట్రాక్టర్ అయ్యారు అన్నారు జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ.. జిల్లా అందరిది... మెడికల్ కాలేజ్ విద్యార్థులకు మంచి విద్య అందాలి.. సీఎం, ఆరోగ్యాశాఖ మంత్రి తో సంబంధం... అడిగే హక్కు నాకు ఉంది.. బారాబర్ వస్తాం.. జగిత్యాల జిల్లా అందరిది ప్రతిదీ పరిశీలిస్తా ప్రశ్నిస్తా.మీలాగా వ్యక్తిగత విమర్శలు చేయలేదు గుర్తుంచుకో.కోరుట్ల, మెట్పల్లి ఆసుపత్రుల గురుంచి వైద్యుల నియామకం, మౌలిక సదుపాయల గురుంచి అసెంబ్లీ లో అడిగిన విషయం నీకు తెలియదాకోరుట్ల నియోజకవర్గ ప్రజలు రాజ్యాంగ బద్ధంగా నన్ను ఎన్నుకున్నారు..నన్ను ఎవరు సీఎం దగ్గరకు తీసుకుపోవడానికి కాదు ప్రజల డబ్బు ప్రజలకు చెందాలి అభివృద్ధి జరగాలి.జగిత్యాల ఆత్మగౌరవన్నీ తాకట్టు పెట్టినారు నీవు నన్ను విమర్శించడం కాదు నీది నీవు విమర్శ చేసుకో ఏం చేస్తున్నావుకోరుట్ల వాళ్ళు జగిత్యాల వస్తున్నారు అని అంటున్నారు. మీ ఆరోగ్య అవసరాల కోసం హైద్రాబాద్ వెళ్తున్నారు కదా ఎందుకు వెళుతున్నారు.మీ వ్యక్తిగత పనుల కోసం జగిత్యాల ఆత్మగౌరవం తాకట్టు పెట్టడం ఎంతవరకు సమంజసంపెన్షన్ పెంపు, రుణమాఫీ, గత వేసంగి, వర్షాకాలపు సన్న వడ్ల బోనస్, కోసం సీఎం దగ్గరకు వెళదాం మా వెంట తీసుకు వెళ్తా అన్నారుముందు మక్కల కొనుగోళ్ల డబ్బులు వేయండి తరువాత వేరే మాట్లాడుకుందాం.నేను కోరుట్లలో రాజీనామా చేస్తా.. మీరు ఇక్కడ రాజీనామా చేయండి...ఎన్నికలకు వెళ్దాం. అన్నారు. నీలాగా ముంగుటోమాటా వెనుక ఒక మాట మాట్లాడే సంస్కృతి నాది కాదని మనిషి అంటే ఒకేలాగా మాట్లాడాలని ఏదైనా తెలుసుకొని మాట్లాడు రాజకీయాలలో అభివృద్ధిపై ప్రశ్నించాలి తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారుఈ కార్యక్రమం లో మారు సాయి రెడ్డి, దారిశెట్టి రాజేష్,దశరథ్ రెడ్డి,లక్ష్మారెడ్డి,ఫహీం,భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

**సర్పంచులకు అండగా ఉంటా...**

**అభివృద్ధికి నిధులు కేటాయిస్తా.**

**నిజమైన పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగదు..**

**కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది..**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**పదేళ్లు కాంగ్రెస్ జెండా మోసిన వారికే టిక్కెట్లు ఇవ్వాలి..**

**నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడాలి..**

**బీజేపీ..బీఆర్ఎస్తో కుమ్మక్కయి ఒరిజినల్ కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారు..**

**పార్టీ కోసం పని చేసిన కాంగ్రెసు కార్యకర్తల హక్కులు కాపాడాల్సిన బాధ్యత మంత్రి లక్ష్మణ్ కుమార్ పై ఉంది...**

**నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచులు..**

**వార్డు సభ్యుల అభినందన సభ..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థుల ఘన విజయం..**

**అతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుంది మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి....**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులకు అండగా ఉంటుందని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సర్పంచులు పనిచేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు..వార్డు సభ్యులకు అభినందన సభ మంగళవారం ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థుల విజయం సాధించడంతో కాంగ్రెసు శ్రేణులు ఉత్సాహం ఉప్పొంగింది.జిల్లాల్లోని వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచులు, వార్డు సభ్యులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...నూతనగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.మంత్రిగా అన్ని విధాలుగా సర్పంచులకు అండగా నిలుస్తాను. అన్నారునిధుల విషయంలో సర్పంచులు ఆందోళన చెందవద్దు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగదు అని ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలన్నారుకాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త నుండి మంత్రిగా ఎదిగినా. అన్నారుప్రజల మధ్య ఉన్న వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటది ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని వేసి చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు నిధుల కేటాయింపులో, అభివృద్ధిలో అండగా నిలిచాలని ఎవరు అధైర్య పడవద్దు అనిమాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటారు అభినందనీయం అన్నారురేవంత్ రెడ్డి పాలనలోఅభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు అన్నారు కాంగ్రెస్ పార్టీ విధానాలకు రేవంత్ రెడ్డి ఆలోచన విధానానికి ఆకర్షితులై ఎంతో మంది పార్టీ లో చేరారు అన్నారు జగిత్యాల లో మాత్రం ఎవ్వరు గెలిచిన పర్వాలేదు..కానీ ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు గెలువొద్దని పార్టీ లోకి మధ్యలో వచ్చిన వారు అడ్డుకున్నారు ఇది ఎంతవరకు సమంజసం ఉన్నారుతనను కలిస్తేనే అభివృద్ధి జరుగుతుంది సర్పంచులు అంటూ బెదిరిస్తున్నారు అధిష్టానం దీనిపై దృష్టి పెట్టాలన్నారునక్క లాగా వచ్చి ఉడుము లాగా తయారు అయ్యిండు ప్రజలు గమనిస్తున్నారు అన్నారుఅభివృద్ధి మీ దగ్గర కాదు.. ప్రభుత్వం



వద్ద ఉంది..నిధులు కేటాయించి, అభివృద్ధి చేసేది ప్రభుత్వం. అన్నారు మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారం తోజగన్నాథ్ లో 18 కోట్లతో వంతెన మంజూరు చేయించిన అన్నారు ఎమ్మెల్యే గా ఓడినా రేవంత్ రెడ్డి సహకారం తో మూడు నెలల్లో 30 కోట్లు నిధులు తీసుకువచ్చిన..10 కోట్లు ఉపాధి హామీ నిధులు10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు..10 కోట్లు నియోజక వర్గ నిధులు తెచ్చానన్నారుకాంగ్రెస్ లో ఉడుముల వచ్చి తన తాబేదారులకు నిధులు కట్టబెట్టి, మా మీదనే పెత్తనం చెలాయిస్తున్నారూ ఇది సరికాదన్నారుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిధులు వచ్చేవి...మా హక్కులు కాజేసి..నిధులు తన అనుచరులు బీ ఆర్ ఎస్ నాయకులకు కేటాయిస్తున్నారు అని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులను పక్కనపెట్టిబీజేపీ నాయకులను సింగిల్ విండో పర్సన్ ఇంచార్జి లుగా నియమించడం నిజమయిన కాంగ్రెస్ కార్యకర్తల పై వివక్షకు నిదర్శనం అన్నారు పదేళ్లు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని కష్టపడిన వారికి మంత్రి లక్ష్మణ్ కుమార్ అండగా నిలుస్తారని భావిస్తున్న అన్నారు నేను అభివృద్ధిలో ముఖ్యమంత్రి స్థాయి తో పోటీ పడిన.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తో పోటీ పడి..జగిత్యాల జిల్లాలో జే ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల, నాక్ కేంద్రం, వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయించిన అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగిత్యాల మున్సిపాలిటీ లో 24 గంటలు తాగు నీరు అందించిన అన్నారు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంగడి చిట్టి రద్దు చేయించిన అన్నారు నీ స్వార్థం కోసం.. నీ కడుపు నింపు కోవడం కోసం కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి గరిబోల్ల పొట్ట కొట్టడం సరికాదు అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పదేళ్లు జెండా మోసిన కాంగ్రెస్ నాయకులకు ఎంపీటీసీ, జెడ్పీటి సీ టిక్కెట్లు ఇవ్వండి అన్నారు పదేళ్లు జెండా మోసిన వారికే హక్కు..ఉంటది.. పార్టీ లోకినడుమ వచ్చినోళ్ళు అడ్డం వస్తే సహించేది లేదు అన్నారు.గ్రామ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకే టిక్కెట్లు ఇవ్వాలి అన్నారు.పార్టీ నాయకుల కష్టాలు తెలిసిన వ్యక్తిగాకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలి..అని లక్ష్మణ కుమార్కు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ప్రతిపక్షంలో ఉండి వెన్నంటి ఉండి లక్ష్మణ్ కుమార్ కొట్లాడారు.జగిత్యాల నియోజక వర్గ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి..అధిక నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు.సొంత పార్టీలో కనపడని శత్రువుతో పోరాటం చేస్తున్నాం..కాంగ్రెస్ పార్టీ లో ఏం జరుగుతుందో గమనించాలి..పదేళ్లు కష్టపడిన కార్యకర్తలు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కష్టాలు పడుతున్నాం.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఎంపీపీ, జెడ్పీటిసి టికెట్లు గెలిపించుకుంటాం.గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు..అని హెచ్చరించారుడీ సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ...నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేస్తున్న..పార్టీ పదవులు ముఖ్యం కాదు.. విశ్వసనీయతే నాకు ముఖ్యం..నాలుగు దశాబ్దాలుగా నిబద్ధతగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను..ప్రలోబాలకు లొంగే నాయకుడిని కాదు.. అంటూ ఉద్వేగంగా మాట్లాడారు.జీవన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ కి కట్టుబడి పని చేస్తాను అని అన్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్ని క్కైనా సర్పంచ్లు చలుగల్ సర్పంచి జున్ను రాజేందర్ లక్ష్మీపూర్ సర్పంచి స్వామి రెడ్డి, ధరూర్ సర్పంచ్ శీలం సురేందర్, పలువురు సర్పంచులు కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్ , మై పాల్ రఘువీర్ గౌడ్ త్రతలు పాల్గొన్నారు

# ఆర్మీలో దేశ రక్షణ సేవలందించి....
# నేడు సొంత ఊరి లో సర్పంచ్

### ప్రజాసేవే ప్రథమ కర్తవ్యం

### నూకపల్లి సర్పంచ్ గా ఎన్నికైన రిటైర్డ్ ఆర్మీ జవాన్ శ్రీనివాస్

**మల్యాల, ప్రభాతవార్త** పుట్టిన ఊరు అభివృద్ధి చెందాలి,,,గ్రామ సమస్యలు పరిష్కారం కావాలి,, ప్రజా సేవలో ముందుండాలి ఇదే ఆయన ప్రథమ కర్తవ్యం! మల్యాల మండలం నూక పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చెవుల మద్ది శ్రీనివాస్ అలియాస్ మిలిటరీ శ్రీనివాస్ లక్ష్యం,,,,,,,2003 నుండి 2019 వరకు ఇండియన్ ఆర్మీ జవాన్ గా పనిచేసి హవల్దార్ హోదా నుండి పదవి విరమణ పొందిన శ్రీనివాస్ నూక పెల్లి గ్రామ ప్రజలకు వెన్నంటే ఉంటూ, గ్రామంలో ఎన్నో విలువ నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు, వీటిని పరిష్కరించాలంటే సర్పంచ్ గా పోటీ చేయడమే ఉత్తమమని భావించగా, ఎన్నికలలో సర్పంచ్ స్థానం జనరల్ రిజర్వు అయినప్పటికీ శ్రీనివాస్ సర్పంచ్ గా పోటీ చేశారు, పట్టుదలతో ఆయన ఎన్నికల్లో



విజయం సాధించారు, దేశ రక్షణలో భాగంగా ఆర్మీలో హవల్దార్ సేవలు అందించి, గ్రామంలో కూడా ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకుని ఎన్నికల్లో పోటీ చేశానని శ్రీనివాస్ అన్నారు, ముఖ్యంగా నూక పల్లి రామన్నపేట గ్రామాల సరిహద్దు వివాదం పరిష్కరించడం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని, మద్దుట్ల నూక పల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే జరిపించేందుకు గాను, అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో కృషి చేస్తానన్నారు, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకే అంకితం అవుతానని ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు,

# మెట్‌పల్లి వార్త

## రాబోయే ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం

### బిజెపి రాష్ట్ర నాయకులు డా.రఘు చిట్నేని



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతామని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని పేర్కొన్నారు. మంగళవారం కోరుట్ల నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన బిజెపి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు,వార్డ్ మెంబర్ లకు డాక్టర్ రఘు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యాదగిరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేశ్,, మండల అధ్యక్షుడు కొమ్ముల రాజ్ పాల్, కోరుట్ల మండల అధ్యక్షుడు పంచారి విజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, భోగ దత్తు, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు బస్ సర్వీసులు నడిపేందుకు చర్యలు

### నాలుగు నెలల్లో బస్సు డిపో నిర్మాణ పనులు పూర్తి

### బస్ డిపో నిర్మాణంతో సరిహద్దు రాష్ట్రాలకు ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది

### టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి వై నాగిరెడ్డి ఐపీఎస్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 16:** ఏటూర్ నాగారం లో బస్ డిపో నిర్మాణంతో సరిహద్దు రాష్ట్రాలకు ,ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, మరో నాలుగు నెలల్లో బస్సు డిపో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి .వై .నాగిరెడ్డి ఐపీఎస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ నందు నిర్మిస్తున్న బస్ డిపో నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న మేడారం జాతరకు ఏటూర్ నాగారం బస్ డిపో నుండి బస్ సర్వీస్ లు నడపబడుతాయని ఆయన తెలిపారు. బస్ డిపో నిర్మాణానికి నాలుగు కోట్ల 99 లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామని త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిపోలో 50 బస్సులను అందుబాటులో ఉంచుతామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతామని ఆయన తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రీడాకారున్ని సన్మానించిన మంత్రి సీతక్క

### వెంకటాపూర్ (రామప్ప)ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన గోగు శేషు రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక కాగా మంగళవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క శేషును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ములుగు జిల్లా పేరును నిలబెట్టేలా క్రీడాకారులు ప్రతిభ చూపాలన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పించేలా కృషి చేస్తామన్నారు. కాగా కరీంనగర్ జిల్లాలో ఈనెల 25 నుంచి 27 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో శేషు పాల్గొననున్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కబడ్డీ చైర్మన్ పైడాకుల అశోక్, అధ్యక్షుడు భూక్య రవీందర్, కార్యదర్శి పోలేపాక జనార్దన్ ,ఉపాధ్యక్షుడు చింత కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కట్టేకోళ్ల వెంకటేష్, అసోసియేషన్ బాధ్యుడు గోగు రాజయ్య, మద్దెల నవీన్ సీనియర్ క్రీడాకారులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

### చొప్పదండి: ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణం లోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయం 11 వార్షికోత్సవం సందర్భంగా తిరువాభరణ సేవ, మహా పడి పూజ అగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పోలోజు చరణా చార్యులు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ కమిటీ ఛైర్మెన్ పొన్నం రజిత రాజేశం గౌడ్ దంపతులు పూజ లో పాల్గొని అయ్యప్ప స్వామికి అష్టద్రవ్య అభిషేకం, పుష్పాభిషేకం, మహా పడి పూజ నిర్వహించారు. అనంతరం స్వాములకు, భక్తులకు అల్పాహారం ,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు వేంసాని రవీందర్ గొల్లపల్లి శ్రవణ్ కుమార్ ఆలయ కమిటీ చైర్మన్ పొన్నం రాజేష్ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి బొడిగె వెంకటేష్ అనుమండ్ల మహేష్ బొడిగ అజయ్ పొన్నం శ్రీనివాస్ చేపూరి సత్యనారాయణ, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, అయ్యప్ప మాలధారణ భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నలకు వ్యవసాయానికి నీటి సమస్య రావొద్దు

### మంగపేట డిసెంబర్15, ప్రభాతవార్త.

ఖరీఫ్ వరి సాగు సమయానికి కొత్త తూమ్, సెటర్స్ నిర్మాణం పనులు జరుగుతుందన్నారు. ఇరిగేషన్ ఇఈ సూచనలతో అండర్ వాటర్ డైవర్స్ (నీవి) సిబ్బందితో తాత్కాలిక పనులు పూర్తి చేపించినందుకు మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలం లోని నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోనీ మల్లూరు వాగు ప్రాజెక్టు కుడి కాలువ తూము లింకేజి తెగిపోవడం తో గత కొంత కాలంగా ప్రాజెక్టు కు ఇరువైపులా వున్నా అన్నదాత రైతన్నలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క స్పందించి పక్కన వున్నా ర్నాష్ట్ర లోని విశాఖపట్నం నుండి ప్రొఫెషనల్ అండర్ వాటర్ డైవర్స్ నలుగురు బృందం తో నిన్న మరమ్మత్తులు చేపట్టాగా యుద్ధ ప్రాతి పాధికన ఇరిగేషన్ అధికారుల సూచనల మేరకు దాదాపు గా పూర్తికానుంది తదుపరి కొత్త తూము కుడా ఏర్పాటు చేసి సెటర్స్ నిర్మాణం కుడా జరుగుతుంది అని స్థానిక నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్, మల్లూరు ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్,గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బసరికాని నాగార్జున,అన్నలా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయం హుండీ లెక్కింపు

### మెట్ పల్లి,ప్రభాతవార్త:




దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం ఒక్క రోజు హుండీ లెక్కింపు చేసినట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి పేర్కొన్నారు.వివిధ సేవ టికెట్స్ ద్వారా,అమ్మవారి హుండీలు లెక్కించగా మొత్తము రూ. 28861/లు సమకూరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక శివ కేశవ్,మ్యాత శ్రావంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విష్ణువర్ధనాచార్యుల జన్మదిన వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త,** పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రముఖ వేద పండితులు పంచాంగ కర్త శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి సంబరాలను నిర్వహించారు వచ్చిన భక్తులకు పండ్లను వితరణగా పంపిణీ చేశారు ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ గుర్రం ఆనంద రెడ్డి పుల్యాల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

### మూడో విడత ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. మంగళవారము గంభీరావుపేట మండలంలో జరగనున్న మూడో విడత ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బుధవారం 80 సర్పంచ్ స్థానాలకు, 551 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికలు జరిగే నాలుగు మండలాలు కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. పరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీధర్ ఎంపీఓ సుధాకర్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.






## రెండోసారి సర్పంచ్ గా ఆశీర్వదించిన గ్రామస్తులు

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట,గాంధీనగర్ గ్రామ సర్పంచ్ గా బాలసాని పరశురామును గ్రామ ప్రజలు రెండోసారి గెలిపించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాలసాని పరుశురాములు మాట్లాడుతూ నన్ను నమ్మి రెండోసారి నాకు సర్పంచ్ గా సేవ చేసే అవకాశం ఇచ్చిన గ్రామస్తుల రుణాన్ని తీర్చుకుంటా అని పేర్కొన్నారు.గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. నిత్యం గ్రామస్తులకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు..

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి

### .. అగ్గి పెట్టెలో ఇమిడే రెండు గ్రాముల బంగారు చీర ఆలయ ఈఓ కు అందించిన నల్ల విజయ్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవా**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కి అగ్గిపెట్టెలో ఇమిడే బంగారు చీరను చేనేత కళాకారుడు విజయ్ అందించాడు. మంగళవారం సిరిసిల్ల చేనేత కళాకారుడు, చేనేత కళా రత్న అవార్డు గ్రహీత నల్ల విజయ్ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కి ప్రత్యేకించి అగ్గిపెట్టెలో ఇమిడే రెండు గ్రాముల బంగారు చీరను వారం రోజులపాటు శ్రమించి నేశాడు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ ఈవో వెంకటస్వామికి ఈ చీ రను అందివ్వడం జరిగింది. ఈ చీర పొడవు 5.30 మీటర్లు వెడల్పు 48 ఇంచులు దీనిని తయారు చేయుటకు వారం రోజుల వ్యవధి పట్టడం విశేషం. గతంలో విజయ్ తండ్రి నల్ల పరంధాములు వారసత్వాన్ని నిలబెట్టుకుంటూ గతంలో పరిమళించే పట్టుచీర మరియు ఊసరవెల్లి దబ్బనంలో, ఉంగరంలో దూరే చీరను, తామర అరటి నారతో చీరలను కాకుండా 202 రంగుల, మూడు కొంగుల చీరను తయారుచేసి ఎన్నో అవార్డులను సొంతం చేసుకోవడం జరిగింది. అలాగే బంగారం మరియు వెండి చీరలను తయారుచేసి చేనేత కళ ను ప్రపంచానికి పరిచయం చేసి సిరిసిల్ల ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేశాడు. అంతేకాకుండా ఆపరేషన్ సింధు పాలువను ప్రత్యేకించి తయారుచేసి భారత ప్రధాని అయిన నరేంద్ర మోడీకి అందించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇటీవల తెలంగాణ క్యూఆర్ కోడ్ను కూడా తయారుచేసి చేనేత కళలకు పుట్టినిల్లుగా సిరిసిల్లను నిరూపించడం జరిగింది. ఇంకా మరెన్నో ప్రయోగాలు చేస్తూ చేనేత కళ వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయాలని ఉద్దేశంతో ఉన్నట్లు విజయ్ తెలిపాడు.



## బంగారు పతకం సాధించిన దివ్యాంగ మహిళా ఉద్యోగికి సన్మానం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

శ్రీలంక లో జరిగిన ఆసియన్ పారా త్రోబాల్ ఛాంపియన్షిప్ మెన్ , ఉమెన్ టోర్నీలోగోల్డ్ మెడల్ సాధించిన అర్చన ను మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఈ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి పట్టుదలతో దేశం తరఫున ఆడి విజయం సాధించిందని గుర్తు చేశారు. చాలామంది సహ ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చిన సహాయ సహకారంతో ఆమె ఈ విజయం సాధించిందని తెలిపారు. ఒకవైపు ఉద్యోగం నిర్వహించుకుంటూ బాధ్యతలను నెరవేర్చుకుంటూ మరోవైపు కుటుంబ బాధ్యతలను నెరవేర్చుకుంటూ ఆటలలో ప్రతిభ చూపించి పతకం తీసుకొని రావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు . అలాగే మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని దివ్యాంగులు కూడా ప్రోత్సాహం ఇస్తే అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తారని అర్చన అందరికీ ఆదర్శం అన్నారు . కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ స్రవంతి.సఖీ సిబ్బంది ఐ సి పి ఎస్ సిబ్బంది జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది శోభన , ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ సంతోష్ కుమార్ , శ్రీపాద తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ప్రజలు పట్టం..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ సర్పంచ్ ల ఆత్మహత్యలకు కారణమైన కేటీఆర్ లీగల్ సెల్ ఏర్పాటు చేస్తా అని చెప్పడం సిగ్గుమాలిన చర్య అన్నారు.బిఆర్ఎస్ ఆరిపోయే దీపం అని అన్నారు.త్వరలో త్వరలో బిజెపిలో టిఆర్ఎస్ విలీనం ఖాయమని అన్నారు.అభద్రత భావంతో కేటీఆర్ జుటా మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.మూడో విడత పూర్తికాక ముందే హుటాహుటిన అభినందన సభ పెట్టడం దేనికో కేటీఆర్ చెప్పాలి ప్రశ్నించారు.ప్రజలను పక్కదోవ పట్టించే కార్యక్రమానికి కేటీఆర్ పునుకున్నట్లు కనిపిస్తుంది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింగం,మార్కెట్ డైరెక్టర్ పొన్నాల పరుశురాం, జిల్లా నాయకులు లింగాల భూపతి,సత్తు శ్రీనివాస్ రెడ్డి,కట్కూరి రాజశేఖర్,గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, మునిగల రాజు,చుక్క శేఖర్,సుద్దాల శ్రీనివాస్, మిరలా శ్రీనివాస్,ఎగుర్ల ప్రశాంత్,భరత్,చెన్నమనేని ప్రశాంత్,కే మనోజ్,జనార్దన్ రెడ్డి,వయ్యావుల శ్రీను, చంద్రం,బండి పరుశురాం,ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## భారీ మెజారిటీ ఇచ్చి సర్పంచ్ గా ఆశీర్వాదం

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.జిల్లెల్ల గ్రామం తంగళ్ళపల్లి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ.సిరిసిల్లసిద్దిపేట ప్రధాన రహదారి లో సిద్దిపేట జిల్లాను అనుకొని ఈ గ్రామం ఉంటుంది.మండలంలో ఈ గ్రామానికి ప్రత్యేక పేరు.ఎన్నికల సమయంలో అందరి దృష్టి ఈ గ్రామం పైన ఉంటుంది.అన్ని కులాలు ఉండే సమూహం ఈ గ్రామం.ఈ ఊరిలో 3535 మంది ఓటర్లు ఉన్నారు.పంచాయతీ ఎన్నికలు జరగగా జిల్లెల్ల గ్రామం నుండి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు.ఈనెల 14వ తేదీన జరిగిన ఎన్నికల్లో మొత్తం 2,916 ఓట్లు పోలయ్యాయి.ఇందులో ఒక్క అభ్యర్థికి 702 ఓట్లు,ఇంకో అభ్యర్థికి 476 ఓట్లు రాగ దుబ్బాక రజిత రమేష్ కు 1672 మంది ఓటర్లు ఓటు వేసి సుమారు 970 ఓట్ల భారీ మెజారిటీ ఇచ్చి సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వాదం అందించారు.గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏ అభ్యర్థి కూడా ఇంత మంచి మెజారిటీ రాలేదు. చరిత్రలో నిలిచిపోయే మెజారిటీ ఇచ్చి దుబ్బాక రజిత రమేష్ ను గ్రామస్తులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దుబ్బాక రజిత రమేష్ మాట్లాడుతూ గ్రామస్తులు మమ్మల్ని నమ్మి చరిత్రలో నిలిచిపోయే మెజారిటీ ఇచ్చి సర్పంచిగా గ్రామానికి సేవచేసే భాగ్యాన్ని కల్పించడం మా అదృష్టమని అన్నారు. గ్రామస్తులు మా పైన పెట్టిన బాధ్యతను,నమ్మకాన్ని కాపాడుకుంటామని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మండలంలో జిల్లెల్ల గ్రామాన్ని మొదటి స్థానంలో నిలుపుతామని అన్నారు.



## మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 730 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

### పోలింగ్,కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా,ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్,ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ముస్తాబద్ , ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ మంగళవారం ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు. .ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్ 33 జోనల్ టీమ్స్ 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో),క్విక్ రియాక్షన్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం , నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని తెలిపారు . ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం,గెలిచిన అభ్యర్థులు వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు,డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు .ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలువినియోగించుకోవాలి

**జిల్లా ఉప వైద్యాధికారి**

**డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జయపాల్ రెడ్డి మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రులను వైద్య సేవలను వినియోగించుకోవాలని, అందుకు ఆరోగ్య కార్యకర్తలున్నారని ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన ఏమైనా సమస్యలు ఉన్న తమను సంప్రదించాలని వారికి సూచించారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలు పది రకాల పరీక్షలు చేసయించుకునెలా ఆరోగ్యకార్యకర్తలు చూడాలని ,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్, ఏఎన్ఎం ,సూపర్వైజర్ల ల పనితీరు గురించి తెలుసుకున్నారు.మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు.గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పి హెచ్ సిఎన్ ఎంలు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

**చెక్ లిస్ట్ చూసుకోవాలి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త



జగిత్యాల జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజున ఎండపెల్లి, మండలంలో నేడు జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, మదన్మోహన్, రవి కుమార్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డీఎస్పీ రఘు చందర్,ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోనూ బాధ్యతను మరవని తల్లి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విధుల్లోనూ తల్లిగా తన బాధ్యతను మరవలేదు ఓ ఉద్యోగిని. పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల సిబ్బందిగా పని చేస్తున్న ఆ ఉద్యోగినికి ఇద్దరు పిల్లలున్నారు. ఇందులో ఒక బాబు, మరో పాలు తాగే చిన్నారి ఉండగా, భర్తతో చిన్నారిని వెంట తీసుకొని వచ్చి విధుల్లో పాల్గొనడం కనిపించింది.



## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

**శాంతియుత, స్వేచ్ఛాయుత,**

**నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెలలలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, కైజెపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో102 గ్రామపంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 563 ఉన్నాయని తెలిపారు. డీసీపీ 02, ఏసీపీ 07, సీఐలు 32, ఎస్ఐలు 97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు 270, కానిస్టేబుళ్లు 520, హోంగార్డులు 240, ఆర్మడ్ సిబ్బంది 190, క్యూఆర్టి టీమ్స్ 54, రూట్ మొబైల్ పార్టీలు 57, మిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్ ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.



**జగిత్యాల వార్త**

## సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా

**మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

సీనియర్ సిటీజెన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ జగిత్యాల జిల్లా వారి 2026 నూతన సంవత్సర గోడ క్యాలెండర్ల ను మంత్రి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు వయోధికులకు అందిస్తున్న సేవలను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,పూసాల అశోక్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, ఎమ్.డి.యాకుబ్, ప్రకాష్ రావు, ఎమ్.డి.ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్,రాజ్ గోపాల్ చారి, సంజీవ రావు, నారాయణ,పుల్లూరి సత్యనారాయణ ఇంద్రయ్య, కరుణ, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు

**853 మంది పోలీసులతో భారీ బందోబస్తు**

**పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమలు**

**విజయోత్సవ ర్యాలీలలు, ఊరేగింపులకు అనుమతి లేదు**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త



జగిత్యాల జిల్లాలో జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మద్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూడవ విడతకి సంబంధించి జిల్లాలో బుగ్గారం, ధర్మపురి,ఎండపల్లి, గొల్లపల్లి,పెగడపల్లి,వెల్గటూర్ మండలాలలో మొత్తం 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 45 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ తో మొత్తం 853 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అదికారులకు ,సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు.ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, బాణసంచాలు కాల్చడం, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎం సి సి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

# నేడే మూడవ విడత ఎన్నికలు

**6మండలాలు 119 గ్రామపంచాయతీ 1276 వార్డులు.**

**6 గ్రామ పంచాయతీలు 228 వార్డులు ఏకగ్రీవం**

**113 గ్రామపంచా యతీలలో ఎన్నికలు 456,**

**మంది సర్పంచ్ అభ్యర్థులు 860,**

**వార్డులకు ఎన్నికలు2364 మంది వార్డు అభ్యర్థులు బరిలో**

**853 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికలలో విధులు**

**45రూటు మొబైల్స్ పోలీస్ సిబ్బంది**

**మూడో దఫా లో 175024 మంది ఓటర్లు**

**పకడ్బందీఎన్నికల నిర్వహణ కు అంతా సిద్ధం**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు లకు పోటీ చేసే అభ్యర్థులు హోరాహోరీ ప్రచారాలతో పాటు పలు వాగ్దానాలు చేసి ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అనేక వ్యూహాలు పొన్నడం పాటు అనేక హామీలు ఇవ్వగా ఓటర్లు తమ అభిప్రాయాలను ఓట్ల రూపంలో తమ అభిప్రాయాలను తెలుపనుండగా అభ్యర్థులు మాత్రం మాకే ఓటు వేస్తారని మేమే గెలుస్తామని ఎవరు దీమలో వారు ఉన్నారు.కాగా జిల్లా యంత్రాంగం నేడు బుధవారం నిర్వహించే పోలింగ్కు సర్వం సిద్ధం చేసింది. ఆరు మండలాల్లో నిర్వహించే పోలింగ్లో 1306 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1706, అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు విధులు నిర్వహించనున్నారు. కాగా 45 రోడ్లలో మొబైల్ పోలీస్ సిబ్బందితోపాటు 853 మంది పోలీసులు భద్రత ఏర్పాటు నిర్వహిస్తున్నారు.. కాగా జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో మూడు దాపాలుగా ఎన్నికలు జరగనున్నవి. కాగా జిల్లాలో 385 గ్రామ పంచాయతీలు ఉండగా 3536 వార్డులు ఉన్నాయి. జిల్లాలో 6072 63 మంది ఓటర్లు ఉన్నారు.ఈనెల 11 న మొదటిదప కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్పల్లి వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి భీమారం కథలాపూర్ మండలాలలో ఎన్నికలు పూర్తయినాయి. కాగా ఈ నెల 14 ఆదివారం రెండవ విడత నిర్వహించిన ఎన్నికలలో 144 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 10 సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే 1276 వార్డులు ఉండగా ఒక వార్డుకు నామీ నేషన్ దాకలు కాలేదు కాగా 330 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 134 గ్రామపంచాయతీలకు , 946 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. కాగా మూడో ద ఫాలో 119 గ్రామపంచాయతీలు ఉండాలా ఆరు గ్రామపంచాయతీలో ఏకగ్రీవ అయినాయి . 113 గ్రామపంచాయతీలో పోలింగ్ నిర్వహించనున్నారు. కాగా 456 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు, అలాగే 1088 వార్డులు ఉండగా 228 వార్డులు ఏకగ్రీవ అయ్యాయి 860 వార్డులలో ఎన్నికలు నిర్వహించనున్నారు. 2364 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నారు మూడవ దఫాలో ఆరు మండలాలు ఉండగా ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మపురి బుగ్గారం గొల్లపల్లి వెల్గటూర్ ఎండపల్లి పెగడపల్లి మండల లో ఎన్నికలు జరగనున్నాయి. మూడవ దఫా నిర్వహించే ఎన్నికలలో .. ధర్మపురి మండలంలో 25 గ్రామపంచాయతీ లు ఉండగా 35389 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే బుగ్గారం మండలంలో 10 గ్రామ పంచాయతీలు ఉండగా 17347 మంది ఓటర్లు ఉన్నారు. ఎండపెల్లి మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా 24077 మంది ఓటర్లు ఉన్నారు వెల్గటూర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా 22684 మంది ఓటర్లు ఉన్నారు. గొల్లపల్లి మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండాలా 39658 మంది ఓటర్లు ఉన్నారు. పెగడపల్లి మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా 35,869 మంది ఓటర్లు ఉన్నారు. కాగా మూడోదఫాలో నిర్వహించే ఎన్నికలలో119 గ్రామపంచాయతీలు ఉండగా 6 ఏకగ్రీవం అయినాయి. అందులో ధర్మపురి మండలంలోని బోదారి నక్కల చెరువు గూడెం సర్పంచ్, వార్డు మెంబర్లు ,ఉపసర్పంచి మొత్తం ఏకగ్రీవం అయినాయి. మిగతా 5 ధర్మపురి మండలంలోని దోనూరు, నరసింహులపల్లి, ఎండపల్లి మండలంలోని కొండాపూర్, పెగడపల్లి మండలంలోని రాజారాం పల్లి, రాములపల్లి గ్రామాలు సర్పంచులు ఏకగ్రీవం అయినాయి. ...కాగ ఎన్నికల నిర్వహణకు ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 853 మంది పోలీస్ సిబ్బందినీ నియమించారు. కాగా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటి చేస్తున్న అభ్యర్థులు గత పది రోజుల నుండి వారి వారి గెలుపుకై అహర్నిశలు శ్రమించడంతోపాటు మద్యం విందులు పలు హామీలు గెలిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని బాండ్ పేపర్ల మీద పలు వాగ్దానాలు రాసి ఇవ్వడంతో పాటు మహిళా సంఘాలకు కుల సంఘాలకు గెలిచిన వెంటనే నూతన భవనాలు కట్టిస్తామని అనేక హామీలు ఇచ్చారు . ప్రతిరోజు ఓటర్ల ఇండ్లలోకి అనేకసార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థి ంచడం జరిగింది. కానీ ఓటర్లు మాత్రం ఎవరికీ ఓటు వేసి గెలిపిస్తా రో అని భ్యర్థులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వేచి చూస్తున్నారు.కాగా నేడు బుధవారం నిర్వహించే మూడవ దఫా ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించిన అనంతరం సర్పంచులు వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు ఓటమి తెలిపి అనంతరం వార్డు సభ్యుల నుండి ఒకరిని ఉపసర్పంచినీ. ఎన్నుకుంటారు. బాగా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థి పది రోజు నుండి గ్రామాలలో యువతను వెంట పెట్టుకొని పొద్దున సాయంత్రం మధ్యాహ్నం ఓటు అభ్యర్థించడానికి ప్రతి ఇంటికి వెళుతూ కొందరైతే ఏకంగా కాళ్లు మొక్కుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఎంతో ప్రాదయపడ్డారు కొందరైతే డబ్బులు మద్యం దావతులు ఇవ్వడంతో పాటు గెలిచినంక గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానని హామీలు ఇచ్చారు ఒక్కొక్క గ్రామంలో ఇద్దరి నుండి మొదలుకొని ఐదుగురు ఎనిమిది 12 మంది వరకు సర్పంచి పదవికి పోటీ చేస్తున్నారు వారి వారి గెలుపుపై వ్యూహాలు పన్నుతూ ఓటర్లను మచ్చిక చే సుకోవడానికి సర్వప్రయత్నాలు చేసినారు కానీ ఓటర్లు మాత్రం ఎవరికీ ఓటు వేసి ఎవరి నీ గెలిపిస్తారో తెలియడంలేదని సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులు సమాలోచనలు చేస్తున్నారు .ఎవరింటికి పోయినా నీకు ఓటు వేస్తామని ఓటర్లు హామీలు ఇస్తున్నారు. కానీ ఓటర్లు ఎవరికి ఓటు వేసి గెలిపిస్తా రో నని అభ్యర్థులు ప్రాణాలు పెట్టుకుని వేసి చూస్తున్నారు.















## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం....

### మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్

*మానకొండూర్: ప్రభాతవార్త:*

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బిజెపి నేత,కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ అన్నారు.ఇటీవల పంచాయితీ ఎన్నికల్లో బిజెపి మద్దతుతో గెలిచిన సర్పంచ్ లకు,ఉప సర్పంచ్ లకు,వార్డు సభ్యులకు మానకొండూర్లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు



కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని నమ్మి ప్రజలు బిజెపి మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించారని తెలియజేశారు.ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని గుగ్గిళ్లపు రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి సర్పంచ్ అంబటి స్వామి,కెల్లేడు సర్పంచ్ ఆడెపు రజితవిజయ్, లక్ష్మీ ్మపూర్ గ్రామ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్, బిజెపి నాయకులు కచ్చకాయల రాజేంద్రప్రసాద్,మార్కొండ రమేష్ పటేల్,సొన్నాకుల శ్రీనివాస్,బొగ్గుల రమేష్,త్యాగరాజు,వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ మాడుగుల రమేష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఏరియా స్థాయి సమాఖ్య మహిళా సంఘం, జిల్లా పరిషత్ సెకండరి బాలికల పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలు చేయడం అనేది బాలల భవిష్యత్తును నాశనం చేస్తుందని, చదువుకునే బాలికలకు తెలిసి, తెలియని వయసులో వివాహాలు చేయడం వల్ల శారీరక, మానసిక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. దీంతో ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోలేక అనేక అవకాశాలు వివాహాలు చేయడం వల్ల కోల్పోతారని అన్నారు. ఎక్కడైనా ఎవరైనా బాల్య వివాహాలు జరిపే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ - 1098కు, చైల్డ్ హెల్ప్ డెస్క్ 9490881098 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సివో స్వరూప, బాలికల పాఠశాల ఇంచార్జి హెచ్ఎం ఆసియా, ఉపాధ్యాయులు సదానందం, శ్రీనివాస్, శారద, అనూష, కందుకూరి శోభారాణి, రాజు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**





పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిమూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న,బషీరోద్దీన్, ధీరజ్ ,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా I వర్క్‌షాప్‌లో 56వ రక్షణ పక్షోత్సవం..

**..... గోదావరిఖని ,ప్రభాతవార్త:**



..... ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు ఘనంగా జరిగాయి. తనిఖీ కన్వీనర్ దామోదరరావు, ఆర్‌జీ 1 జెనరల్ మేనేజర్ లలిత్‌కుమార్, రీజియన్ సేఫ్టీ జెనరల్ మేనేజర్ మధుసూదన్, మడ్డి ఎల్లయ్య, ఏఐటీయూసి డిప్యూటీ జనరల్ సెక్రటరీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉద్యోగులకు రక్షణ ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్షణ ఎల్లప్పుడూ మనసులో ఉండాలని, బొగ్గు ఉత్పత్తిలో వర్క్‌షాప్ సేవలు సంస్థ అభివృద్ధికి దోహదపడుతున్నాయని ముఖ్య అతిథులు సూచించారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎన్.దామోదరరావు, ఆర్‌జీ1 జెనరల్ మేనేజర్ లలిత్‌కుమార్, రీజియన్ సేఫ్టీ జెనరల్ మేనేజర్ మధుసూదన్, ఏరియా సేఫ్టీ అధికారి సాయిప్రసాద్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, అధికారులు జితేందర్ సింగ్, డి.రమేష్‌బాబు, మాథ్యూ జాన్సన్, ఇంజనీర్లు చంద్రశేఖర్, రాజ్‌కుమార్, హరీష్, రామకృష్ణ, డి.గణేష్, పిట్ సెక్రటరీ బి.రవి, కమిటీ సభ్యులు కె.వెల్దారి, జి.దామోదర్, కె.సుధాకర్, జి.నాగసాయి, పి.ఆదినారాయణ, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలోని ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**ఎద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి పట్టణంలోని వలు ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణి మంగళవారం తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ రిన్యూవల్‌కు దరఖాస్తు చేసుకున్న ఉమ డెంటల్ క్లినిక్, లోటస్ హాస్పిటల్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అల్లోపతి, ఆయుర్వేద, హోమియో, సిద్ధ, యునాని వైద్యము కు చెందిన క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ అంటే క్లినిక్స్, హాస్పిటల్ లు, క్లినికల్ ల్యాబ్ లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు, ఫిజియోథెరపీ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్2010 ప్రకారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ యందు నమోదు చేయించుకోవాలని అన్నారు. నమోదు చేసుకోకుండా నిర్వహించడం చట్ట వ్యతిరేకమని, ఇంకా ఏమైనా రిజిస్ట్రేషన్ చేసుకోని హెల్త్ ఫెసిలిటీలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. తాత్కాలిక, శాశ్వత రిజిస్ట్రేషన్ అయిన ఎస్టాబ్లిష్ మెంట్‌ల వివరాలు జిల్లా వెబ్సైటు నందు పొందుపరుస్తామని, అభ్యంతరాలు ఉంటే వెబ్సైట్ లో ప్రదర్శించిన 30 రోజుల్లో తగిన ఆధారాలతో తెలియ జేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో భద్రత పట్ల పకడ్బందీగా వ్యవహరించాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఎన్నికల్లో భద్రత పట్ల పకడ్బందీగా వ్యవహరించాలని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బందికి సూచించారు. 3వ విడత పోలింగ్‌లో భాగంగా పెద్దపల్లి పోలీస్ సిబ్బందితో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటుతోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

## సంయుక్త కార్యదర్శిగా అనంతరాములు

**నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ పెన్షనర్ గుండు అనంత రాములు నియమితులయ్యారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయులుగా సుమారు మూడున్నర దశాబ్దాలు రంగారెడ్డి జిల్లాలో కేతేపల్లి, నడిగూడెం మునగాల మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్ అయ్యారు.

# హుజూరాబాద్ వార్త



## తమ కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తోన్న మాజీ కౌన్సెలర్

## బాధితులు గాదె విజయ, వెంకట కృష్ణ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



తమ కుటుంబాన్ని మాజీ కౌన్సెలర్ గాదె మాధవి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తోందని బాధితులు గాదె విజయ, వెంకట కృష్ణ రెడ్డి ఆరోపించారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమకు వారసత్వంగా వచ్చిన భూమిని, తమకు తెలియకుండానే ఇతరులకు విక్రయించడంతోపాటు 18 మందితో కేసులు పెట్టించిందని వాపోయారు. సర్వే నెంబర్ 225, సర్వే నెంబర్ 36 సంబంధించిన భూములు కోర్టు కేసులో ఉన్నాయని, ఆ భూములకు సంబంధించి ఎవరు లావాదేవీలు జరుపవద్దని కోర్టు నుండి ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ భూములను ఇతర వ్యక్తులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో అధికార బలంతో పలు మార్లు కేసులు పెట్టించి, ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పుడు అధికారంలో లేకపోయిన మమ్మల్ని ఎవరు ఏం చేయలేరంటూ వేధిస్తున్నారని, వలుకుబడి ఉందనే నెపంతో భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఒకే సర్వే నెంబర్‌లో గల భూమిని, వివిధ వ్యక్తులకు అమ్మి అందరిని మోసం చేస్తుందన్నారు. తమకు ఏమి జరిగిన దానికి ఆమె పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా అధికారులుపై గాదె మాధవిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం పెద్దపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పిల్లలకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు బలమైన పునాది అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ఇక్కడ చదువుతున్న పిల్లలకు యూనిఫామ్, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు క్రమము తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని, ఈ దశలో అందించే విద్య ఆటలు అభ్యాస సామాగ్రి పిల్లల సర్వతో ముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటికి అదనంగా మరో 5 పీఎం శ్రీ పూర్వ ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయని, జిల్లాలు మొత్తం పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని కలెక్టర్ వెల్లడిరచారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే కాకుండా పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వేడుకలు ప్రారంభం

**నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

మండలంలోని సిరిపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ధనుర్మాస వేడుకలు మంగళవారం ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. సుప్రభాతము, అర్చన, కుంకుమ సహస్రనామ, తిరుప్పావై నివేదన, నీరాజనం మంత్రపుష్ప కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వేదాంతం చక్రధరాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# సింగరేణితో ఏడేళ్ల అనుబంధానికి బాలరాం వీడ్కోలు.

## కార్మికులు, అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు ..

. గోదావరిఖని, ప్రభాతవార్త:

.... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో తన ఏడేళ్ల అనుబంధానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ప్రేమపూర్వకంగా వీడ్కోలు పలికారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సరం సందర్భంగా కార్మికులు, సూపర్‌వైజర్లు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏడేళ్ల కాలంలో తనపై చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగ సందేశం విడుదల చేశారు.137 ఏళ్ల సింగరేణి ప్రస్థానంలో లక్షలాది మంది కార్మికులు సంస్థ అభివృద్ధికి తమ శ్రమను అంకితం చేశారని పేర్కొన్నారు. అలాంటి సంస్థకు సేవ చేసే అవకాశం లభించడం తన జీవితంలో గొప్ప గౌరవమని చెప్పారు. వివిధ హోదాల్లో పనిచేస్తూ సింగరేణి తల్లి సేవలో భాగస్వామ్యం కావడం తనకు లభించిన అదృష్టమని తెలిపారు.సింగరేణి ఆర్థిక స్థితిగతుల బలోపేతం, కార్మిక సంక్షేమం పెంపుపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. 13 దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికే పరిమితమైన సంస్థను విభిన్న రంగాల వైపు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఫలితంగా సింగరేణి జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతోందని అన్నారు.ఒడిశాలోని నైనీ బొగ్గు



బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభం, రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం, కర్ణాటకలో బంగారం-రాగి గనుల అన్వేషణ లైసెన్సుల సాధన వంటి చారిత్రక విజయాలను ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రపంచంలోని పలు దేశాల్లో సింగరేణి కార్యకలాపాలు విస్తరించనున్నట్లు తెలిపారు.బొగ్గు రంగంలో మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించినట్లు చెప్పారు. 5,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. సింగరేణి భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసేలా విజన్ డాక్యుమెంట్ 2030-2047 రూపొందించినట్లు తెలిపారు. అంతర్జాతీయ విస్తరణకు బాటలు వేయడానికి సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.తన పదవీకాలంలో సింగరేణి గణనీయమైన పురోగతి సాధించిందని వెల్లడించారు. సంస్థ టర్నోవర్ 61.7 శాతం పెరిగి రూ.37 వేల కోట్లకు, స్థూల లాభం 197 శాతం వృద్ధితో రూ.28,456 కోట్లకు, నికర విలువ 186 శాతం పెరిగి రూ.24,100 కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. సంస్థ చరిత్రలోనే అత్యధిక లాభం నమోదుకావడం అందరికీ గర్వకారణమన్నారు.కార్మికుల హృదయాల్లో తనకు లభించిన స్థానం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రమాదాల తగ్గింపు, మహిళా సాధికారత, యువ కార్మికుల్లో ప్రేరణ నింపే కార్యక్రమాలు తనకు సంతృప్తినిచ్చాయని అన్నారు. ఈ విజయాలకు డైరెక్టర్లు, జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమిష్టి కృషే కారణమని స్పష్టం చేశారు.తనకు సీఎండీగా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గానికి, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణతో పాటు ఒడిశా, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల ప్రజాప్రతినిధుల సహకారాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.సింగరేణి ఒక గొప్ప కుటుంబమే కాకుండా అద్భుతమైన పాఠశాల అని పేర్కొన్న బాలరాం, ఇక్కడ పొందిన అనుభవం తన జీవితాంతం తోడుంటుందని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు, గనుల ప్రమాదాలు, బొగ్గు మార్కెట్‌లో పోటీ వంటి సవాళ్లను అధిగమిస్తూ సింగరేణిని ముందుకు నడిపినట్లు చెప్పారు.సింగరేణితో తన ఏడేళ్ల అనుబంధం మరచిపోలేని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతుందని పేర్కొంటూ, సంస్థ అంతర్జాతీయ వేదికపై దేశ పతాకాన్ని ఎగురవేసే రోజు ఎంతో దూరంలో లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘జై సింగరేణి.. జై తెలంగాణ.. జై హింద్.. జై భారత్ అంటూ ఆయన వీడ్కోలు సందేశాన్ని ముగించారు.

# ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి తపస్‌అలుపెరగని ఉద్యమాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) అలుపెరగని ఉద్యమాలను చేపడుతోందని జోన్ ఎన్నికల పరిశీలకులు వీరమల్ల వెంకటరమణారావు అన్నారు. తపస్ జిల్లా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికలో భాగంగా మంగళవారం జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, 2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దుకింద వేతనాలు చెల్లించాలని, కేజీబీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అనంతరం జిల్లా, మండల అధ్యక్షయ ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహించారు. తపస్ జిల్లా అధ్యక్షుడిగా ముస్కుల సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండవేని జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జోన్ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ వెంకటేష్, జిల్లా ఎన్నికల అధికారి బోనగిరి దేవయ్య, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ తండ్రి మృతి

సుల్తానాబాద్ , ప్రభాతవార్త

పెద్దపల్లి గ్రంధాలయ సంస్థ జిల్లా అధ్యక్షు లు అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అంతటి రాజలింగం గౌడ్ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. అంతటి రాజలింగం సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 11 సంవత్సరాలు సుల్తానాబాద్ ఉపసర్పంచ్ గా, వార్డు సభ్యునిగా పదవులను అలంకరించారు. దివంగత మాజీ సర్పంచ్ గరిగే మధురయ్య సర్పంచ్ గా ఉన్న సమయంలో ఉప సర్పంచ్ గా 11 సంవత్సరాలు పదవి బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఎన్నోసార్లు వార్డు సభ్యులుగా పనిచేసి ప్రజలకు సేవ చేశారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అంతటి రాయలింగు గౌడు ఇక లేరన్న వార్తతో సుల్తానాబాద్ లో విషాద ఛాయలు నెలకొన్నాయి. కాంగ్రెస్ వాదిగా అంతటి రాయలింగు ప్రస్థానం తో సుల్తానాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి జీవం పోశాడు. అంతటి రాయలింగు గౌడ్ మరణం దిగ్భ్రాంతిని చేకూర్చింది. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సంతాపాన్ని ప్రకటించారు. అంతిమయాత్రలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు, వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఇన్‌చార్జి సీఎండీగా కృష్ణభాస్కర్ బాధ్యతలు.

గోదావరిఖని ,ప్రభాతవార్త:

.... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఇన్‌చార్జి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ నియమితులయ్యారు. ప్రస్తుత ఇన్‌చార్జి సీఎండీ ఎన్. బలరాం డిప్యుటేషన్ గడువు ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణభాస్కర్‌కు ఈ బాధ్యత లను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది.కేంద్ర రెవెన్యూ సర్వీసు నుంచి డిప్యుటేషన్‌పై తెలంగాణకు వచ్చిన బలరాం.. సింగరేణి సంస్థలో సంచాలకుడిగా, అనంతరం ఇన్‌చార్జి సీఎండీగా మొత్తం ఆరేళ్ల పాటు సేవలందించారు. ఆయన పదవీకాలంలో సింగరేణి ఆర్థికంగా బలోపేతమ వడంతో పాటు విభిన్న రంగాల్లోకి విస్తరించేందుకు కీలక నిర్ణ యాలు తీసుకున్నారని అధికారులు పేర్కొన్నారు. సాధారణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే అధికారులకు ఐదేళ్ల డిప్యుటేషన్ గడువే ఉండగా, బలరాం విషయంలో ఏడాది అదనంగా పొడిగింపు లభించింది. ఆ గడువు ముగియడంతో మరోసారి పొడిగింపు కోరాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం కేం౹ దానికి తెలియ జేసి నట్లు సమా చారం.ఇక ఇన్‌చార్జి సీఎండీగా బాధ్యత లు స్వీకరిం చిన కృష్ణభాస్క ర్ పరిపాలనా అనుభ



వంతో పాటు సంస్థా గత నిర్వహణలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన అధికారిగా పేరుగాంచారు. సింగరేణి అభివృద్ధి, కార్మిక సంక్షేమం, భవిష్యత్ ప్రాజెక్టుల అమలుపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. సంస్థను మరింత స్థిరంగా ముందుకు నడిపించే బాధ్యతలు కృష్ణభాస్కర్ భుజాలపైకి వచ్చాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పెద్దపల్లి వార్త

## రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

టియుఎఫ్ఐడిసి నిధులు రూ.70లక్షలతో పెద్దపల్లిలోని శుభాష్ నగర్‌లో గల శ్రీనిక ఆసుపత్రి నుంచి శుభాష్ విగ్రహం వరకు చేపట్టిన బిటి రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మురికి కాలువలు నిర్మించడం, నూతన విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రోడ్డు పూర్తి అయినట్లయితే జెండా చౌరస్తా వరకు బైపాస్ రోడ్డుగా ప్రజలకు అందుబాటులో వస్తుందన్నారు. రోడ్డు విస్తరణ పనులకు సహకరిస్తున్న వ్యాపారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకవస్తే వెంటనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు రాజ్యాంగంపై దాడి

‘పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఉపాధి హామీ పథకంలోని మహాత్మా గాంధీ పేరు తొలగించాలనే ప్రయత్నం రాజ్యాంగంపై చేసిన దాడి అని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ న్యూఢల్లీలోని పార్లమెంట్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి వెన్నెముకగా రూపొందించిన ఈ పథకాన్ని రాజకీయ కారణాలతో బలహీనపరచాలనే ప్రయత్నాన్ని ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు. కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఇది పేదలకు పని, గౌరవం, జీవన భద్రతను హామీ ఇచ్చిన రాజ్యాంగ పరమైన హక్కు అని తెలిపారు. కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పించి, సంక్షోభ కాలాల్లో ఆశగా నిలిచిన ఈ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం అంటే భారతదేశ ఆత్మపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. గాంధీజీ పేరు న్యాయం, శ్రమ, చివరి వరుసలో ఉన్న పేదవాడి ఆశకు ప్రతీక అని పేర్కొంటూ, స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా బీజేపీకి గాంధీజీ పేరు ఎందుకు భయం అని ప్రశ్నించారు. ఇది సంస్కరణ కాదు, రాజకీయ ప్రతీకారమనిచ, ఇది పాలన కాదు చరిత్రను చెరిపేయాలనే ప్రయత్నమని ఎంపీ వంశీకృష్ణ మండిపడ్డారు. గాంధీజీ విలువలను కాపాడేందుకు దేశం మొత్తం ప్రతిఘటిస్తుందని అన్నారు.

## స్లాట్ బుక్ కాకపోతే పత్తి అమ్మేడే కాదు

మర్రిగూడ:డిసెంబర్ 16 ప్రభాతవా౽

క్రేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. మాల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని చింతపల్లి, మర్రిగూడ మండలాల మిల్లులు యాప్‌లో చూపిస్తున్నప్పటికీ, స్లాట్ బుక్ కాకపోవడంతో రైతులు పత్తి విక్రయించలేని పరిస్థితి నెలకొంది. పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చినా స్లాట్ లేకపోవడంతో కొనుగోలు జరగక రైతులు వెనుదిరగాల్సి వస్తోంది. జనవరి 9వ తేదీ వరకు స్లాట్లు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చిన సమయంలో విక్రయం జరగకపోవడంతో ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతోందని వారు వాపోతున్నారు.

# నూతన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

బలవంతపూర్ సర్పంచ్ కరుణను అభినందించిన ఎమ్మెల్యే సత్యం



చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తైదల గణేష్, తైదల శేఖర్ , శేర్ల దానయ్య, కాసర్ల రాజేశం, దొమ్మటి గంగాధర్, తిరుపతి, నక్క అనిల్, నక్క శ్రీనివాస్ , కొను తిరుపతి, బాసోజీ ప్రసాద్ ,కట్ట రవి, తోపాటు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు

**మల్యాల, ప్రభాత వార్త** పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన గ్రామ పంచాయతీల సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, మంగళవారం మల్యాల మండలం బలవంతపూర్ లో కాంగ్రెస్ బలపరిచిన బి కాం ,బి,ఈడి విద్యావంతురాలు తైదల కరుణ గణేష్ సర్పంచ్ గా విజయం సాధించగా, మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరుణ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు, గ్రామాలలో విద్యావంతులు ఎన్నిక కావడం శుభ పరిణామమని కొని యాడారు, గ్రామాల అభివృద్ధికి ప్రజా సంక్షేమం కు ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, తాను కూడా అభివృద్ధికి సహకరిస్తా మన్నారు, కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు షేర్ల పద్మ, మల్యాల సింగిల్ విండో

## ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుందని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లింగాల ఆనంద్, ఉపసర్పంచ్ ఇనుకొండ రమణారెడ్డి మేడిపల్లి సత్యం సమక్షంలో గంగాధరలోని ప్రజా కార్యాలయంలో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధిని సైతం అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో నియోజక వర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు, కోలపురి శ్రీకాంత్, మండల లక్ష్మయ్య, దుంపల ఐలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాసవేణి శ్రీనివాస్, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొ న్నారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాసవేణి శ్రీనివాస్, ఉప సర్పంచ్,వార్డు సభ్యుల కు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర ప్రజా కార్యా లయంలో ఎమ్మెల్యే కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్య



మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సాయి గౌడ్,పవుల్ తదితరులు పాల్గొన్నారు.


## మల్యాల సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్‌కు అభినందనల వెల్లువ

**మల్యాల, ప్రభాతవార్త** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద మేజర్ పంచాయతీ గా పేరుగాంచిన మల్యాల పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఘన విజయం సాధించిన బిజెపికి చెందిన బొట్ల జయ ప్రసాద్ లకు అభి నందనలు వెల్లువెత్తుతున్నాయి, మల్యాల చరిత్రలోనే పంచాయతీ లో ఊహించని విధంగా బిజెపి అడుగు పెట్టింది, బొట్ల ప్రసాద్ గత రెండు పర్యా యాలు ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ నిరాశపడకుండా ఈసారి బీసీ రిజర్వు మహిళ కోటాలో ఆయన సతీమణి జయను సర్పంచ్ గా పోటీ చేయగా, భారీ మెజార్టీతో సర్పంచ్ పదవి దక్కించుకుంది, దీంతో జయ ప్రసాద్ విజయం పట్ల స్థానికులు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు, మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్ లు సర్పంచ్ జయప్రసాద్ లను సన్మానించారు, కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్ ,నాయకులు తాటిపాముల శ్రీహరి, దూస దేవరాజు, కొక్కుల సుధాకర్, గుండేటి ఆంజనేయులు ,కటకం మహేష్ పాల్గొన్నారు



## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

రామడుగు ప్రభాతవార్త,




విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగారావు అన్నారు. ఐఐటీ పాలక్కడ్ లో సీట్ సాధించిన వెలిచాల గ్రామంలోనిసరస్వతి హైస్కూల్ పూర్వ విద్యార్థి బొల్లబత్తిని శుభచరణ్, వారి తల్లిదండ్రులు పద్మ- చంద్రమోళిని మంగళవారం సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీకి అనుకూలంగా సమాజంలో విద్యార్థులు మెలగాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యానికి అనుగుణంగా కృషిచేయాలన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం ఇటీవలి ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన వీర్ల నర్సింగారావు, ఉప సర్పంచ్ ఎల్లమ్మల వసంతను స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## సర్పంచ్ ఆదిరెడ్డిని అభినందించిన మంత్రి అడ్లూరి మాజీ మంత్రి జీవన్


మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీపీ ,జడ్పిటిసి పదవులను అలంకరించి రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో తన స్వ గ్రామమైన ముత్యంపేట సర్పంచ్ పదవికి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచిన దారం ఆదిరెడ్డిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మాజీమంత్రి టి, జీవన్ రెడ్డి లు అభినందించారు, ఈ సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆదిరెడ్డి మంత్రులను కలవగా, సర్పంచ్ గా ఆదిరెడ్డి భారీ మెజార్టీ తో విజయం సాధించడం పట్ల వారు అభినందించి సన్మానించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన మంగళపల్లి ఉపసర్పంచ్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలోని మంగళపల్లి ఉప సర్పంచ్ గా ఎన్నికైన వెల్మ ఏవన్ రెడ్డి తోపాటు నూతనంగాఎన్నికైన వార్డ్ మెంబర్లతో మొదటిసారి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పారదర్శకంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మిట్టపల్లి రమ్య మన్మోహన్ రెడ్డి,, పెద్దల్లి సంపూర్ణ పృథ్వి,, గాండ్ల లచ్చన్న,,సిరిసిల్ల శైలేష్,, కల్లెం స్రవంతి,,జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలకు నిర్వహించి మందులను అందజేశారు విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని వైద్యులు సూచించారు ఆరోగ్యంగా ఉంటేనే విద్యారంగంలో రాణిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన సిహెచ్ఓ వెంకటస్వామి ఏఎన్ఎం నల్లల పుష్పలత ఆశా వర్కర్లు పద్మ వసంత పలువురు సిబ్బంది పాల్గొన్నారు

# యాసంగి మొక్కజొన్న సాగు పైన అవగాహన సదస్సు

కరీంనగర్ సేద్య విభాగం శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్.

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం చింతామణి తండాలో యాసంగి మొక్కజొన్న సాగు పైన అవగాహన సదస్సు,మొక్కజొన్న విత్తన పంపిణీ కార్యక్రమం చేశారు..ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ వారి ఆద్వర్యంలో అఖిల భారత మొక్కజొన్న పరిశోధన విభాగం వారి సౌజన్యంతో గిరిజన కులాల ఉపప్రణాళికలో భాగంగా చింతామణి తండాలో యాసంగి మొక్కజొన్న సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ సేద్య విభాగం శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్ మాట్లాడుతూ..యాసంగి మొక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులు, జీరోటిల్లేజీ పద్ధతిలో మొక్కజొన్న సాగు చెయ్యాలి అన్నారు. శాస్త్రవేత్త డా. జి. ఉషారాణి మొక్కజొన్నలో హైబ్రిడ్ విత్తనోత్పత్తి తెలియజేశారు. యాసంగి మొక్కజొన్న సాగులో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల ముఖ్యంగా కత్తెర పురుగు సమగ్ర యాజమాన్య పద్ధతులు వివరించారు.వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. ఇ. ఉమారాణి మాట్లాడుతూ.. యాసంగి సాగు కు అనువైన మొక్కజొన్న సంకర రకాలు వాటి గుణగణాలు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారిణి ప్రియదర్శిని రైతులను ప్రోత్సహిస్తూ మొక్కజొన్న సాగులో సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం మొక్కజొన్న పండించే రైతులకు గిరిజన కులాల ఉపప్రాణాళిక క్రింద రైతులకు ఎండు తెగులును తట్టుకునే కరీంనగర్ మక్కా1 అనే హైబ్రిడ్ మక్కజొన్న విత్తనం పంపిణి చేయ్యడ జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి ప్రియదర్శిని,వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్,తిరుపతి నాయక్,గణేష్ నాయక్,బాలకిషన్,చందర్ నాయక్, గుగులోతు సరోజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోరంకు పోటీ..!

**మూడు రోజులుగా క్యాంపులు**

**మద్దతు కూడగట్టుకునే ప్రయత్నంలో పార్టీలు**

**కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో పెరుగుతున్న పోటీ**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

సర్పంచుల ఫోరం కన్వీనర్ కు తీవ్ర పోటీ నెలకొంది. సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో, మరో రెండు రోజుల్లో పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఉన్న నేపథ్యంలో ముందుగానే సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ కు పోటీ చేసేందుకు ఆయా గ్రామాల సర్పంచులు బరిలో నిలిచారు. ఫోరం కన్వీనర్ పదవిని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దృష్టిచారించాయి. ఇప్పటికే మూడు రోజులుగా పలువురు సర్పంచులు క్యాంపులు నిర్వహించిన్నట్లు సమాచారం. కోనరావుపేట మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉండగా, జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులుగా 12 మంది ఎన్నిక కాగా, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పదిమంది సర్పంచులుగా గెలుపొందారు. బిజెపి పార్టీ నుండి ఇద్దరు సర్పంచులు గెలుపొందగా స్వతంత్ర అభ్యర్థులు నలుగురు సర్పంచ్ లుగా ఎన్నికయ్యారు. ఇప్పటికే సర్పంచ్ల ఫోరం కన్వీనర్ పదవిని దక్కించుకోవడం కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేస్తుండగా మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ సైతం కన్వీనర్ ను దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఫోరం కన్వీనర్ ను దక్కించుకునేందుకు టిఆర్ఎస్ పార్టీ నుండి సుద్దాల సర్పంచ్ కుంటేలి నాగరాజు, కొలనూరు సర్పంచ్ జలగం అరవింద్, వట్టిమల్ల సర్పంచ్ గుండా వెంకటేష్ లు ప్రధానంగా పోటీలో నిలిచినట్లు సమాచారం. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నుండి నాగారం సర్పంచ్ అప్పాల నాగభూషణం, మల్కాపేట సర్పంచ్ బోయిని దేవరాజులు పోటీలో నిలిచారు. వీరికి స్వతంత్ర అభ్యర్థులైన నలుగురు సర్పంచులు, బిజెపి పార్టీకి చెందిన ఇద్దరు సర్పంచుల మద్దతు ఏ పార్టీకైతే దక్కుతుందో వారే ఫోరమ్ కన్వీనర్ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కన్వీనర్ దక్కించుకునే ప్రయత్నంలో పోటీలో నిలిచిన అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల ఖర్చుల భారమే! నిధులు విడుదలయ్యేనా

**కార్యదర్శిలకు భారం తొలిగేనా?**

ప్రభాతవార్త కోనరావుపేట

గ్రామపంచాయతి ఎన్నికలవేళ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న గ్రామకార్యదర్శులకు పెద్ద కష్టమొచ్చింది. పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లబాధ్యత కార్యదర్శులు చూస్తున్నారు. ప్రతిసారి ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందస్తుగానే నిదులు విడుదల చేస్తుంది. ఈసారి నిధులుకేటాయించకపోవడంతో కార్యదర్శుల పరి స్థితి దయనీయంగా మారింది. ఇప్పటికే గ్రామాల్లో రెండేళ్ల నుంచి పాలకవర్గాలు లేక పారిశుధ్య పనులు, ఇతర అవసరాలకు కార్యదర్శులే అప్పులు తెచ్చి పెడుతున్నారు. ఇంతలోనే ఎన్నికలు రావడం, ఖర్చు తడిసిమోపడవుతుండడంతో ఎవరికి చెప్పుకోలేక కుమిలిపోతున్నారు.పంచాయతీ ఎన్నికల సందర్భంగా నామి నేషన్ల స్వీకరణ మొదలు లెక్కింపు వరకు గ్రామస్థాయిలో కార్యదర్శులే ఏర్పాట్లుచేయాల్సి ఉంటుంది. ఓటర్ స్లిప్పలపంపిణీ, పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణతో పాటు ఉద్యోగుల భోజన ఏర్పాట్లు చూడాల్సి వస్తోంది. కేంద్రాల వద్ద టెంట్లు కూడా వేయించాల్సి ఉండడంతో ఒక్కో పంచాయతీకార్యదర్శికి 30 వేల నుంచి 40 వేల రూపాయల వరకు పైగా




ఖర్చువుతోందనిచెబుతున్నారు. తప్పనిసరిపరిస్థితుల్లో. జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలుజరుగుతుండగా, మొదటి, రెండో విడత ఎన్నికల నిర్వహణ పూర్తి కాగా మూడో విడత ఎన్నికల పోలింగ్ మిగిలి ఉంది. ఇప్పటి వరకు ఎన్నికల నిర్వహణ ఖర్చు లన్నీ అప్పు తెచ్చి మరీ తామే భరిస్తున్నా మనికార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో తప్పని సరి పరిస్థితుల్లో ఏర్పాట్లు చేస్తుండగా, మ రింత భారం పడకుండా ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కార్యదర్శులు కోరుతున్నారు.

## వేములవాడ రూరల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సామ తిరుపతిరెడ్డి ఎన్నిక

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సామ తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి అధ్యక్ష పదవికి ఎన్నుకున్న సర్పంచులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ ఎన్నిక ప్రక్రియలో సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రోత్సాహం, మార్గదర్శకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు.



# వేములవాడ వార్త

## చందుర్తిలో కారు బస్సు డి తప్పిన ప్రమాదం



చందుర్తి,డిసెంబరు 16: ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో ని రాజీవ్ గాంధీ బస్టాండ్ వద్ద మంగళవారం సాయంత్రం కారు బస్సు ఢీకొన్నాయి. కోరుట్ల నుండి వేములవాడ వెళుతున్న వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, వేములవాడ నుండి మల్యాల వెళుతున్న కారు మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో కారు కు ముందు భాగంలో దెబ్బతినగా బస్సు కు పక్క సైడ్ లో కొంత భాగం డ్యామేజ్ అయ్యాయి, బస్సులోని ప్రయాణికులకు కారులో ప్రయాణిస్తున్న వారికి ఎవరికి కూడా ఎలాంటి హాని జరగలేదు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు



## వేములవాడ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జనగామ కనుకసేను నాయీ, ఉపాధ్యక్షులుగా ఎలగందుల దేవయ్య నాయీ, గౌరవ అధ్యక్షులుగా సాగరం దేవదాసు, ప్రధాన కార్యదర్శులుగా జనగామ మల్లికార్జున్, కోశాధికారిగా జనగామ ఓంకార్,సహాయ కార్యదర్శిగా ఎలగందుల రమేష్ , గౌరవ సలహాదారుగా జనగామ తిరుమల్, శ్రీనివాస్ నాయీ లను ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు .

# తాత్కాలిక షెడ్ల నిర్మాణం చేసి కూల్చి వేయండి

## రెండు నెలల గడువు ఇచ్చిన హైకోర్టు
## మార్కెట్ వ్యాపారులకు ఊరట

మంథని ప్రభాతవార్త;

మంథని కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు హైకోర్టులో ఊరట లభించింది. నూతన మార్కెట్ నిర్మాణం కొరకు మార్కెట్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారి షెడ్లను కూల్చివేసే ప్రక్రియను రెండు నెలల పాటు వాయిదా వేసి వారికి తాత్కాలిక షెడ్లను నిర్మాణం చేపట్టాలని హైకోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన మార్కెట్ నిర్మాణానికి తాము అడ్డు కాదని తమకు నూతన మార్కెట్ నిర్మాణం అయ్యేవరకు తాత్కాలిక తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ మార్కెట్ వ్యాపారస్తులు హైకోర్టు న్యాయవాది షకీరా బేగం ద్వారా కోర్టులో కేసీఆర్ గా పిటిషనర్ల తరపున



హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ వాదించారు. కాగా హైకోర్టు ముందు వ్యాపారస్తులు తమ ఇబ్బందులను కోటి తీసుకురాగా నిర్మాణాలు చేసేదాకా రెండు నెలల పాటు గడువు ఇస్తూ, నూతన మార్కెట్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత వారికే కేటాయింపు చేయాలన్న షరతులు విధిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందనీ పిటీషన్ల తరపున న్యాయవాది తెలిపారు. వివరాల్లోకి వెళితే మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న పాత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ లో కొత్త నిర్మాణాల కోసం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో దాదాపు రూ.4కోట్ల మంజూరు చేయించారు. కాగా మార్కెట్లో దాదాపు 50 మందికి పైగా ఉన్న కూరగాయల వ్యాపారుల కోసం బొక్కల వాగు కట్టపై దాదాపు 40 షెడ్లను తాత్కాలికంగా వెదురు తడకలతో షెడ్లను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. దీనిపై మంథని కూరగాయల మర్చేంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధం రవీందర్, ఉపాధ్యక్షులు కోరవేన సతీష్, స్ట్రీట్ వెండర్ ఎర్ల సాగర్ తదితరులు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా హైకోర్టు వాదనలు విన్న అనంతరం తాత్కాలిక సెల్లు నిర్మాణం చేసినా అనంతరం కూల్చి వేయాలని అందుకోసం రెండు నెలల సమయం ఇవ్వడంతో వ్యాపారులకు ఊరట లభించినట్లు అయింది.

## అయ్యప్ప దేవాలయం వైభవంగా మెట్ల పూజ

మంథని ప్రభాతవార్త;



స్వామియే శరణం శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషతో పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రాంగణం మారు మ్రోగింది. మంగళవారం అయ్యప్ప భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో మెట్ల పూజ నిర్వహించారు. పట్టణంలోని సత్యసాయి నగర్ కు చెందిన పాత శివాని సంతు దంపతుల ఆధ్వర్యంలో మెట్ల పూజను వైభవంగా నిర్వహించారు. గురు స్వామి భద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ మెట్ల పూజలో పట్టణంలోని అనేకమంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప భక్తులతో పాటు పలువురికి అన్నదానం చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు కలిసిన కన్నాల సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త;



రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య మంగళవారం కలిశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కన్నాల గ్రామం నుండి ఘన విజయం సాధించిన అనంతరం ఆయన గ్రామ స్తులు పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గుడిసె గట్టయ్య ను అభినందించారు. గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు పర్వతాలు యాదవ్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి కలిసిన అడవీ శ్రీరాంపూర్ నూతన పాలక వర్గం



ముత్తారం, ప్రభాతవార్త;

హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ నూతన పాలక వర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మంత్రికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. నూతన పాలక వర్గాన్ని మంత్రి శ్రీధర్‌బాబు అభినందించారు. అత్యధికంగా 1078 ఓట్ల మెజారిటీకి కష్టపడినందుకు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను మంత్రి అభినందించారు.

## సింగరేణి ఇన్‌చార్జి సీఎండీగా కృష్ణభాస్కర్‌కు బాధ్యతలు.

... గోదావరిఖని, ప్రభాతవార్త: .

..సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఇన్‌చార్జి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న కృష్ణభాస్కర్ (2012 బ్యాచ్ ఐఎఎస్) కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, సింగరేణి ప్రతిష్ఠ మరింత పెరిగేలా ఆయన నాయకత్వం దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఐఎమ్మెస్ నాయకులు జనక్ ప్రసాద్ మంగళవారం సాయంత్రం ప్రత్యేక అభినందనలు తెలిపారు.పరిపాలనా రంగంలో విశేష అనుభవం కలిగిన కృష్ణభాస్కర్.. సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది. కార్మికులతో సమన్వయం, సంస్థాగత క్రమశిక్షణ, భవిష్యత్ ప్రాజెక్టుల అమలుపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తారని అధికారులు పేర్కొంటున్నారు.కొత్త నాయకత్వంలో సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతుందని, కార్మిక సంక్షేమానికి మరింత ప్రాధాన్యం దక్కుతుందని కార్మిక వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు ఎంపీ వంశీకృష్ణ.

. గోదావరి ఖని, ప్రభాత వార్త: ....



దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకూ పెరుగుతున్న వాయు కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తానే స్వయంగా డిజైన్ చేసి తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై ఆయన పార్లమెంట్‌కు వచ్చారు. పర్యావరణహిత రవాణా వ్యవస్థల వినియోగమే కాలుష్య నివారణకు సరైన మార్గమని ఈ చర్య ద్వారా స్పష్టమైన సందేశం ఇచ్చారు.వాహనాల వల్ల విడుదలవుతున్న కార్బన్ ఉద్గారాలే ఢిల్లీలో వాయు కాలుష్యానికి ప్రధాన కారణమని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. మార్పుకు ప్రజాప్రతినిధులే ముందుండాలని, ప్రజలంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.తానే తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌తో పార్లమెంట్‌కు రావడం ద్వారా స్వదేశీ సాంకేతికత, ఆవిష్కరణలు, యువత నైపుణ్యాలను ప్రోత్స హించాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఎంపీ వంశీకృష్ణ చేసిన ఈ వినూత్న ప్రయత్నం రాజకీయ వర్గాలు, ప్రజల్లో విస్తృత చర్చకు దారితీస్తూ పర్యావరణ అంశంపై కొత్త ఆలోచనలకు ఊతమిస్తోంది.

## రామగుండం కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణకు సహకరించండి

.. యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

రామగుండం కోల్ మైన్ ఏర్పాటుకు ఈ నెల 19న సెంటినరీకాలనీలోని మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగనున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకరరావు కోరారు. సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రామగుండం కోల్ మైన్‌కు ఎలాంటి గ్రామాలను తొలగించరని తెలిపారు. మెగా మైన్ ప్రాజెక్టు విస్తీర్ణం 4326 హెక్టార్లు, ప్రస్తుతం సింగరేణి చేతిలో 3266.88 హెక్టార్ల భూమి ఉండగా అందులో అటవీ భూమి 703.23 హెక్టార్లు అటవియేతర భూమి 3682.85 హెక్టర్లు ఉందన్నారు. ప్రాజెక్టు యొక్క జీవితకాలం 41 సంవత్సరాలు ఉంటుందని, రామగుండం కోల్ మైన్ కింద పలు ఓపెన్ కాస్టులు, అండర్ గ్రౌండ్‌ల సముదాయంతో ఈ మెగా మైన్ ఏర్పడుతుందన్నారు. ఆర్జీ 3 పరిధిలో ఓసీపీ1 ఎక్స్పెన్షన్ ఫేస్2, ఓసీపీ2 ఎక్స్పెన్షన్ ప్రాజెక్ట్, అడ్రియాల షాఫ్ట్ అండర్ గ్రౌండ్ కోల్ మైన్ ఎక్స్ పెన్షన్ గని, వకీల్ పల్లి గని, మూసివేయబడిన 10 ఇంక్లైన్ గనులతో ఈ మెగా మైన్ ఏర్పడుతుందన్నారు. దీనిలో జీడికే10ఎ గని, వకీల్ పల్లి మైన్‌లను ఓపెన్ కాస్టులుగా మార్చుతారని, రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టు వ్యయం రూ. 2194.05 కోట్లుగా నిర్ణయించారని, ఈ మెగా మైన్ బొగ్గు సామర్థం ప్రతి సంవత్సరానికి 13.74 మిలియన్ టన్నులు కాగా, ప్రతి ఏటా 21 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి జరుపుటకు పర్యావరణ అనుమతి పొందుటకు ప్రతిపాదించబడిరదని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, నేరుగా సమస్యలను తెలియజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ జీఎం మొలంగూర్ రామ్మోహన్, పర్యావరణ అధికారి పి.రాజిరెడ్డి, బి.సుదర్శనం, పర్సనల్ ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, క్వాలిటీ అధికారి బివి.సత్యనారాయణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాకర్లపల్లి మాజీ సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, టిఆర్ఎస్వి నియోజకవర్గ సెక్రెటరీ ఆకుల సాయికుమార్ మంగళ వారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కాకర్లపల్లి గ్రామానికి ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు మంత్రి ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్నికైన వార్డ్ మెంబర్లు మంత్రిని శాలువాతో సత్కరించారు.గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలనీ నూతనంగా ఎన్నికైనా వార్డ్ మెంబెర్లకు మంత్రి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనవేన ఓదెలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండె రాజయ్య కనేవెన కుమారస్వామి వార్డ్ మెంబర్లు మేదరవేన పద్మ రాము కలకుర్తి మోనిక మహేష్ సేనం సంతోష్ రామగళ్ళ రవి పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు కలిసిన సూరయ్యపల్లి సర్పంచ్



మంథని రూరల్ ప్రభాతవార్త;

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా మంథని మండలం సూరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు మంగళవారం కలిశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సూరయ్య పల్లి గ్రామం నుండి ఘన విజయం సాధించిన అనంతరం ఆయన గ్రామస్తులు పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నాగరాజు ను అభినందించారు గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుడు ఆరేళ్ల కిరణ్ గౌడ్ , మాజీ సర్పంచులు ఆకుల కిరణ్ భీముని స్వామి,ఉప సర్పంచ్ ఆరెల్లి సుచిత వరుణ్ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో ఎన్నికలను నిర్వహించాలి

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఎన్నికలను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని మోడల్ స్కూల్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ



చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, మదన్మోహన్, రవి కుమార్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డీఎస్పీ రఘు చందర్, తాసిల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎం.పి.ఓ. శశి కుమార్ రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**.ధర్మపురి,ప్రభాతవార్త.**

ధర్మపురి మండలంలోని 25 గ్రామాలలో ఈనెల 17 బుధవారం జరుగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికల కోసం మంగళవారం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ధర్మపురి మండలంలోని 25 గ్రామ పంచాయితీలు ఉండగా వాటిలో మూడు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.కాగా మిగిలిన 22 గ్రామ పంచాయితిలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టారు.బుధవారం జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో 22 సర్పంచ్ స్థానాలకు గాను 88 మంది అభ్యర్థులు,159 వార్డు స్థానాలకు 409 మంది పోటీ పడుతున్నారు. మండలంలో 8 రూట్ల పరిధిలో నలుగురు జోనల్ అధికారులను నియమించగా, 30 మంది రిటర్నింగ్ అధికారులు,264 మంది ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు,360 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, నలుగురు టీవోటీలు,అదనంగా 50 మంది ఇతర సిబ్బందిని నియమించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సామాగ్రితో ప్రత్యేక



వాహనాల్లో తరలి వెళ్లారు.పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంట గంట వరకు జరగనుండగా,మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మంగళవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రమేష్,స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ రాజగౌడ్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మదుసూధన్, జిల్లా పంచాయితీ అధికారి రేవంత్, డీఈవో రాము, ఇన్చార్జ్ ఎంపీడీవో నరేష్, తహసిల్దార్ శ్రీనివాస్ ,స్థానిక మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు,రాయికల్ ఎంపీడీవో చిరంజీవి సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# నృసింహాలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్.

**ధర్మపురి, ప్రభాతవార్త.**



స్వాతి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. మంత్రి ఆలయంలోకి రాగానే అర్చకులు,అధికారులు ఆలయంలోకి ఘనంగా స్వాగతించారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి శేష వస్త్రం తో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఆలయ పాలకమండలి సభ్యులు రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు చర్యలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



మూడవ విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల లో పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అడిషనల్ ఎస్పి శేషాద్రి ఐపీఎస్ పోలీస్ సిబ్బందికి సూచించారు.ఎన్నికల విధులకు హాజరైన పోలీస్, ఎక్సైజ్ ,ఫారెస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా సాగేందుకు సిబ్బంది తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ జరిగే గ్రామాలలో బి ఎన్ ఎస్ 163 చట్టం అమలులో ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనల కు పాల్పడకుండా శాంతియుతంగా వ్యవహరించాలని పోలీస్ శాఖకు అభ్యర్థులు,ఓట్లు సహకరించాలన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధమైన శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడినట్లయితే పోలీసు విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. డీఎస్పీ రఘు చందర్ , గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కేంద్రముతో పాటు ముస్కానిపేట,కేశన్న పల్లె,తిప్పాపూర్,చిక్కుడువానిపల్లె గ్రామాల సర్పంచులు మామిడి రాజు,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పోతరాజు చంటి, బొల్లవేణి మంజుల,చింతమడక కళ్యాణ్ లను పలువురు నాయకులు మంగళవారం శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఐలయ్య యాదవ్, పర్స ఐలయ్య,పర్శరాం,మహేష్,కనకయ్య,సురేష్,తిరుపతి రెడ్డి,ప్రదీప్ రెడ్డి తదితరులున్నారు.



## మామిడి పూత దశలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



మామిడి పూత దశలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ అన్నారు. మండలంలోని శ్రీరాములపల్లి లో మామిడి తోటలను మంగళవారం పరిశీలించారు అక్టోబర్లో కురిసిన వర్షపాతం వల్ల గత సంవత్సరంతో పోల్చితే జిల్లాలో కేవలం ఐదు పది శాతం మాత్రమే మామిడి తోటల్లో పూత కనిపిస్తుందని అన్నారు. చలి తీవ్రత పెరగడం వల్ల మామిడి పూమొగ్గలు ఏర్పడడంలో వ్యాపించింది ఆలస్యంగా రావడం జరుగుతుందని జూన్ జూలై మాసాలలో క్రమం తప్పకుండా చేసుకున్న వారి తోటలో డిసెంబర్ లోనే పూత రావటం జరుగుతుందని కొన్ని సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దశలో రావడానికి కాకుండా బొరుగులు బారి నుండి కాపాడుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఉద్యానాధికారి అర్చన, విస్తీర్ణ అధికారులు వంశీకృష్ణ, అన్వేష్ గ్రామ మామిడి రైతులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ చట్టని సవరిస్తే ఉపేక్షించే సమస్యలు లేదు

**నాగారం డిసెంబర్ 16 ప్రభాతవార్త.**

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తే ఉపేక్షి ంచే సమస్య లేదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పని దినాలను 100 నుండి 120 రోజులకు పెంచుతున్నట్లు పైపై మెరుగులు దిద్ది ఉపాధి హామీ చట్టని నిర్వీర్యం చేయాలని చూస్తుందని పేర్కొన్నారు పార్లమెంట్లో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజు గార్ అజివిక మిషన్ పేరు మారుస్తూ కొత్త చట్టాన్ని తేవాలని చూస్తుందని వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు లేనిపక్షం లో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు గొడ్డలి నరసయ్య కమటం బుచ్చాలు వే ర్పుల లక్ష్మయ్య మామిడి సుధాకర్ తుంగభిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ధర్మపురి,ప్రభాతవార్త.**



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జైపాల్ రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. ధర్మపురిలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణీ మహిళలకు వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు పది రకాల వైద్య పరీక్షలు చేయించుకునేలా ఆరోగ్య కార్యకర్తలు చూడాలని ఆదేశించారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో సర్పంచుకు సన్మానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

నూతనంగా ఎన్నికైన సర్పంచుకు మహిళా సంఘ సభ్యులు మంగళవారం సన్మానించారు. మండలములోని కేశన్నపల్లె గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ పోతరాజు చంటిని గాయత్రీ మాత మహిళా సంఘం సభ్యులు సర్పంచును శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతరాజు ఎల్లవ్వ,సి ఏ రాజు, మహిళా సంఘం సభ్యులుసుమలత,జ్యోష్ణ,లక్ష్మీ ్మ, పద్మ,హేమలత,రేవతి, లావణ్య తదితరు పాల్గొన్నారు. .



# ఆఖరి దఫా పంచాయితీ ఎన్నికలకు అంత సిద్ధం..

## సమర్ధవంతంగా నిర్వహించాలి..

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆధేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో మూడో దశ (చివరి విడుతలో) నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ ఎన్నికలకు హుజురాబాద్ డివిజన్ పరిదిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్ మండలాల పరిధిలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైందని ఎన్నికల సిబ్బంది ప్రజల సహాకారంతో సమర్ధవంతంగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండల కేంద్రాలలోని ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబూషన్ సెంటర్‌లు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్, హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాలను కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా ఉన్నతాధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు సుడిగాలిలా పర్యటించి, నిర్వహణ చర్యలను పరిశీలించారు. మండలాలల్లోని గ్రామపంచాయితీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు బుధవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్నికలు జరుగనున్నాయి. కలెక్టర్ పర్యటనలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లోని ప్రతి సెంటర్ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఆయా మండలాలలోని గ్రామాలకు వెళ్తున్న ఎన్నికల సిబ్బందితో ఆమె మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని చెక్‌లిస్టు ప్రకారం క్షుణంగా ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఎక్కడైన, ఎమైన సమస్యలు ఉన్న, తలెత్తిన జోనల్ రూట్ అధికారులకు వెనువెంటనే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశించారు. ఎన్నికల విధుల్లోని అధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ఆయా మండల కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రూట్ జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైన సమస్యలు ఎదురైతే వెనువెంటనే అక్కడిక్కడనే చట్టానికి లోబడి పరిష్కరించాలని ఆమె సూచించారు. చివరి దశ పంచాయితీ ఎన్నికలు విజయవంతంగా, ప్రశాంత వాతవారణంలో పూర్తి చేయాలని ఆమె విజ్ఞప్తి చేసారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలోని క్రిటికల్, సిన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఉంటుందని ఆమె తెలిపారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్, టి టీంలు ఎన్నికల అధికారులు సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈసి నిబంధనల ప్రకారం అన్ని హోదాలలో ఉన్న ఎన్నికల సిబ్బంది విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర సామాగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు అధికారులు కేటాయించిన వాహనంలోనే ఎన్నికల సామాగ్రి తరలించాలని కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేసారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై మరింత అవగాహన కల్పించారు. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుందని, మద్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఓటర్‌లు తమ ఓటు హక్కును స్వేచ్ఛపూరిత వాతవారణంలో విధిగా వినియోగించుకునేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేయడం జరిగిందని, కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు.

**హుజురాబాద్ డివిజన్‌లో భారీ గట్టి భద్రత ఏర్పాట్లు..**

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో బుధవారం మూడోవ దశలో ఎన్నికలలో భాగంగా జరుగుతున్న పంచాయితీ ఎన్నికలలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్ మండలాల పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో భారీ గట్టి భద్రత ఏర్పాట్లు చేపట్టారు. గతంలో ఉత్పన్నమైన సమస్యాత్మకమైన గ్రామాలు, పోలింగ్ కేంద్రాలలో పోలీసులు, గట్టి నిఘా ఏర్పాట్లు చేసారు. సబ్ డివిజన్ పరిదిలోని ఓటర్లు స్వేచ్ఛయుత వాతవారణంలో ఉదయం 7గంటల నుండి మద్యాహ్నం ఒంటి గంటలోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎసిపి మాధవి ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. భద్రత ఏర్పాట్లలో హుజురాబాద్ సిఐలు కర్ణాకర్, పులి వెంకట్, జమ్మికుంట సిఐలు రామకృష్ణ, పలువురు సబ్ ఇన్సెపెక్టర్లు గ్రామాలలో గట్టి భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని ఎసిపి మాధవి విజ్ఞప్తి చేసారు. మంగళవారం సాయంత్రం 3గంటల వరకే ఆయా మండలాలోని గ్రామాలకు ఎన్నికల అధికారులు కేటాయించిన వాహనాలలో పోలింగ్ సామాగ్రితో ఎన్నికల సిబ్బంది గ్రామాలకు చేరుకుని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎక్కడ చూసిన గ్రామాలలో పంచాయితీ ఎన్నికలు పండుగ వాతవారణం నెలకొని ఉంది.





## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో

## పటిష్టమైన భద్రత ఏర్పాట్లు...

### -- సిపి గౌస్ ఆలం

*వీణవంక, ప్రభాత వార్త:*

గ్రామ పంచాయతీల 3వ దశ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. మంగళవారం వీణవంక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపి మాట్లాడుతూ కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, విసైదాపూర్ ఐదు మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలు 111, మొత్తం పోలింగ్ కేంద్రాలు 1034 అని పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక ఏసిపి అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసిపి లను సైతం కేటాయించామని తెలిపారు. అలాగే గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం అని, పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామాగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఈ సందర్భంగా సిపి తెలిపారు. ఇందులో 6 ఏసిపిలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్ఐలు, 40 ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178 హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సి.సి. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సిపి తెలిపారు. ఎన్నికల అనంతరం అదే రోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని, ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా సిపి గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు.



## భారీ మెజారిటీ ఇచ్చి సర్పంచ్ గా ఆశీర్వాదం..

### సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్..

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.జిల్లెల్ల గ్రామం తంగళ్ళపల్లి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ.సిరిసిల్లసిద్దిపేట ప్రధాన రహదారి లో సిద్దిపేట జిల్లాను అనుకొని ఈ గ్రామం ఉంటుంది.మండలంలో ఈ గ్రామానికి ప్రత్యేక పేరు.ఎన్నికల సమయంలో అందరి దృష్టి ఈ గ్రామం పైన ఉంటుంది.అన్ని



కులాలు ఉండే సమూహం ఈ గ్రామం.ఈ ఊరిలో 3535 మంది ఓటర్లు ఉన్నారు.పంచాయతీ ఎన్నికలు జరగగా జిల్లెల్ల గ్రామం నుండి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు.ఈనెల 14వ తేదీన జరిగిన ఎన్నికల్లో మొత్తం 2,916 ఓట్లు పోలయ్యాయి.ఇందులో ఒక్క అభ్యర్థికి 702 ఓట్లు,ఇంకో అభ్యర్థికి 476 ఓట్లు రాగ దుబ్బాక రజిత రమేష్ కు 1672 మంది ఓటర్లు ఓటు వేసి సుమారు 970 ఓట్ల భారీ మెజారిటీ ఇచ్చి సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వాదం అందించారు.గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏ అభ్యర్థి కూడా ఇంత మంచి మెజారిటీ రాలేదు. చరిత్రలో నిలిచిపోయే మెజారిటీ ఇచ్చి దుబ్బాక రజిత రమేష్ ను గ్రామస్తులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దుబ్బాక రజిత రమేష్ మాట్లాడుతూ గ్రామస్తులు మమ్మల్ని నమ్మి చరిత్రలో నిలిచిపోయే మెజారిటీ ఇచ్చి సర్పంచిగా గ్రామానికి సేవచేసే భాగ్యాన్ని కల్పించడం మా అదృష్టమని అన్నారు. గ్రామస్తులు మా పైన పెట్టిన బాధ్యతను,నమ్మకాన్ని కాపాడుకుంటామని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మండలంలో జిల్లెల్ల గ్రామాన్ని మొదటి స్థానంలో నిలుపుతామని అన్నారు.

## ఎన్నికల బందోబస్తు నిర్వహణ కై అవగాహన కార్యక్రమం

### -- హజరైన అడిషనల్ డిసిపి భీమ్ రావు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ఎన్నికల బందోబస్తు ఇంచార్జీ ఆఫీసర్, అడిషనల్ డిసిపి భీమ్ రావు ఆధ్వర్యంలో మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం పోలీసులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, మూడో విడత సైతం ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం పోలీసులు నడుచుకోవాలని, సమస్యాత్మక గ్రామాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గొడవలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం బందోబస్తు ఏర్పాట్లు జరపాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బ్యాలెట్ పేపర్లు వెళ్లిన దగ్గర నుండి తిరిగి కౌంటింగ్ అనంతరం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు వాటిని చేర్చే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, టాస్క్ ఫోర్స్ ఏసిపి వి. సతీష్, హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఇన్స్పెక్టర్ ఆఫీసర్స్ పుల్లయ్య, రామచంద్ర రావు, సరిలాల్ ప్రదీప్ కుమార్, రూట్ ఆఫీసర్లు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిమూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ





పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం లి85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న,బషీరోద్దీన్, ధీరజ్ ,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా I వర్క్‌షాప్‌లో 56వ రక్షణ పక్షోత్సవం..

..... గోదావరిఖని ,ప్రభాతవార్త:

..... ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు ఘనంగా జరిగాయి. తనిఖీ కన్వీనర్ దామోదరరావు, ఆర్‌జీ 1 జెనరల్ మేనేజర్ లలిత్‌కుమార్, రీజియన్ సేఫ్టీ జెనరల్ మేనేజర్ మధుసూదన్, మడ్డి ఎల్లయ్య, ఏఐటీయూసి డిప్యూటీ జనరల్ సెక్రటరీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉద్యోగులకు రక్షణ ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్షణ ఎల్లప్పుడూ మనసులో ఉండాలని, బొగ్గు ఉత్పత్తిలో వర్క్‌షాప్ సేవలు



సంస్థ అభివృద్ధికి దోహదపడుతున్నాయని ముఖ్య అతిథులు సూచించారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎన్.దామోదరరావు, ఆర్‌జీ1 జెనరల్ మేనేజర్ లలిత్‌కుమార్, రీజియన్ సేఫ్టీ జెనరల్ మేనేజర్ మధుసూదన్, ఏరియా సేఫ్టీ అధికారి సాయిప్రసాద్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, అధికారులు జితేందర్ సింగ్, డి.రమేష్‌బాబు, మాథ్యూ జాన్సన్, ఇంజనీర్లు చంద్రశేఖర్, రాజ్‌కుమార్, హరీష్, రామకృష్ణ, డి.గణేష్, పిట్ సెక్రటరీ బి.రవి, కమిటీ సభ్యులు కె.వెల్లారి, జి.దామోదర్, కె.సుధాకర్, జి.నాగసాయి, పి.ఆదినారాయణ, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలోని ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

ఎద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణి మంగళవారం తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ రెన్యూవల్‌కు దరఖాస్తు చేసుకున్న ఉమ డెంటల్ క్లినిక్, లోటస్ హాస్పిటల్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అల్లోపతి, ఆయుర్వేద, హోమియో, సిద్ధ, యునాని వైద్యము కు చెందిన క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ అంటే క్లినిక్స్, హాస్పిటల్



లు, క్లినికల్ ల్యాబ్ లు, డయాగ్నొస్టిక్ కేంద్రంలు, ఫిజియోథెరపీ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్2010 ప్రకారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ యందు నమోదు చేయించుకోవాలని అన్నారు. నమోదు చేసుకోకుండా నిర్వహించడం చట్ట వ్యతిరేకమని, ఇంకా ఏమైనా రిజిస్ట్రేషన్ చేసుకోని హెల్త్ ఫెసిలిటీలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. తాత్కాలిక, శాశ్వత రిజిస్ట్రేషన్ అయిన ఎస్టాబ్లిష్ మెంట్ల వివరాలు జిల్లా వెబ్సైటు నందు పొందుపరుస్తామని, అభ్యంతరాలు ఉంటే వెబ్సైట్ లో ప్రదర్శించిన 30 రోజుల్లో తగిన ఆధారాలతో తెలియ జేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో భద్రత పట్ల పకడ్బందీగా వ్యవహరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎన్నికల్లో భద్రత పట్ల పకడ్బందీగా వ్యవహరించాలని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బందికి సూచించారు. 3వ విడత పోలింగ్‌లో భాగంగా పెద్దపల్లి పోలీస్ సిబ్బందితో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటుతోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్ ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితులను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

## సంయుక్త కార్యదర్శిగా అనంతరాములు

నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ పెన్షనర్ గుండు అనంత రాములు నియమితులయ్యారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయులుగా సుమారు మూడున్నర దశాబ్దాలు రంగారెడ్డి జిల్లాలో కేతేపల్లి, నడిగూడెం మునగాల మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్ అయ్యారు.

## తమ కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తోన్న మాజీ కౌన్సెలర్ బాధితులు గాదె విజయ, వెంకట కృష్ణ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తమ కుటుంబాన్ని మాజీ కౌన్సెలర్ గాదె మాధవి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తోందని బాధితులు గాదె విజయ, వెంకట కృష్ణ రెడ్డి ఆరోపించారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమకు వారసత్వంగా వచ్చిన భూమిని, తమకు తెలియకుండానే ఇతరులకు విక్రయించడంతోపాటు 18 మందితో కేసులు పెట్టించిందని వాపోయారు. సర్వే నెంబర్ 225, సర్వే నెంబర్ 36 సంబంధించిన భూములు కోర్టు కేసులో ఉన్నాయని, ఆ భూములకు సంబంధించి ఎవరు లావాదేవీలు జరుపవద్దని కోర్టు నుండి ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ భూములను ఇతర వ్యక్తులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో అధికార బలంతో పలు మార్లు కేసులు పెట్టించి, ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పుడు అధికారంలో లేకపోయిన మమ్ముల్ని ఎవరు ఏం చేయలేరంటూ వేధిస్తున్నారని, పలుకుబడి ఉందనే నెపంతో భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఒకే సర్వే నెంబర్‌లో గల భూమిని, వివిధ వ్యక్తులకు అమ్మి అందరిని మోసం చేస్తుందన్నారు. తమకు ఏమి జరిగిన దానికి ఆమె పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా అధికారులపై గాదె మాధవిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది

### కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం పెద్దపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పిల్లలకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు బలమైన పునాది అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ఇక్కడ చదువుతున్న పిల్లలకు యూనిఫామ్, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు క్రమము తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని, ఈ దశలో అందించే విద్య ఆటలు అభ్యాస సామాగ్రి పిల్లల సర్వతో ముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటికి అదనంగా మరో 5 పీఎం శ్రీ పూర్వ ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయని, జిల్లాలు మొత్తం పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని కలెక్టర్ వెల్లడిరవారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే కాకుండా పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వేడుకలు ప్రారంభం

నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

మండలంలోని సిరిపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ధనుర్మాస వేడుకలు మంగళవారం ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. సుప్రభాతము, అర్చన, కుంకుమ సహస్రనామ, తిరుప్పావై నివేదన, నీరాజనం మంత్రపుష్ప కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వేదాంతం చక్రధరాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.